RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 29 | శుక్రవారం, ఫిబ్రవరి 23, 2024 | పేజీలు : 4

### బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనడానికి సోరెన్‌కు కోర్టు నిరాకరణ

రాంచి : జార్ఖండ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనడానికి మాజీ సిఎం హేమంత్ సోరెన్‌కు పిఎంఎల్‌ఎ కోర్టు గురువారం నిరాకరించింది. శుక్రవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున అనుమతించాలని సోరెన్ కోరగా కోర్టు తిరస్కరించింది. భూ కుంభకోణంతో ముడిపడిన మనీల్యాండరింగ్ కేసులో జనవరి 31న సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ముఖ్యమంత్రి పదవికి సోరెన్ రాజీనామా చేసిన తరువాత ఈ అరెస్ట్ జరిగింది. సోరెన్ సహచరుడు చంపాయి సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## రూ.900 కోట్లతో...

### సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన వర్సిటీ

**ములుగు:** మేడారంలో అంతర్జాతీయ స్థాయిలో అమ్మవార్ల పేరిట సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి హెలిపాడ్ నుండి నేరుగా సమ్మక్క



గుడికి గురువారం చేరుకొని తల్లుల దర్శనం చేసుకున్నారు. అనంతరం నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలు లేకుండా పాడిపంటలతో దేశమంతా సుభిక్షంగా ఉండాలని తల్లులను కోరుకున్నానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. మేడారం జాతరకు 3 కోట్ల 14 లక్షలను కేంద్రం అందించిందని అన్నారు. 900 కోట్లతో సమ్మక్క –సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు తాత్కాలిక సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో తాత్కాలిక భవనం ఏర్పాటు చేసి ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పిస్తామని అన్నారు. అందులో స్థానిక గిరిజన బిడ్డలకే అత్యధిక సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. నూతన యూనివర్సిటీ అయినందున సలహాదారుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వ్యవహరిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యూనివర్సిటీ నిర్మాణ పనులు చేపట్టి త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం శాశ్వత భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు భవన నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణ పనుల కోసం ఇప్పటికే ఏజెన్సీలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 337 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ సేకరించారని, మరింత భూమి సేకరించాల్సి ఉందన్నారు. శుక్రవారం కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా మేడారం రానున్నట్లు తెలిపారు.

### 25న ఆగ్రాలో రాహుల్ యాత్రకు హాజరు కానున్న అఖిలేశ్



లక్నో: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో పోటీ చేయనున్న స్థానాలకు సంబంధించి కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదరడంతో రెండు పార్టీల మధ్య సానుకూలత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాలో ఈనెల 25న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ చేపట్టనున్న భారత్ జోడో న్యాయయాత్రలో సమాజ్‌వాది (ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొనడానికి సంసిద్ధులయ్యారు. ఈమేరకు యుపి కాంగ్రెస్ నాయకుడు దీన్ని ధ్రువీకరించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ 17 స్థానాల్లోను, మిగతా 67 స్థానాల్లో ఎస్‌పి పోటీ చేయడానికి బుధవారం అంగీకారం కుదిరింది.

## గ్లోబల్ రేటింగ్స్‌లో ప్రధాని మోడీ నంబర్ 1



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీకి మరో అత్యున్నత గౌరవం దక్కింది. అత్యధిక జనాదరణ కలిగిన ప్రపంచ నాయకుడిగా నరేంద్ర మోడీ ఆవిర్భవించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ డెసిషన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మార్నింగ్ కన్సల్ట్ జరిపిన సర్వేలో 78 శాతం రేటింగ్స్‌తో ప్రపంచంలోనే అత్యధిక జనాదరణ కలిగిన నాయకుడిగా మొదటి స్థానంలో మోడీ నిలిచారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌లను తోసిరాజని అత్యధిక జనాదరణ గల ప్రపంచ నేతగా నరేంద్ర మోడీ అవతరించారు. ఈ ఏడాది జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ మధ్యన జరిపిన సర్వే ద్వారా ఈ రేటింగ్స్ లభించినట్లు ఏజెన్సీ తన వెబ్‌సైట్‌లో తెలిపింది. ఒక్కో దేశంలో ఆ వారంలో లభించిన వ్యూస్ ఆధారంగా ఈ రేటింగ్స్ నిర్ణయించారు. వరుసగా మూడుసార్లు విజయాన్ని దక్కించుకున్న భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సాధించిన అరుదైన ఘనతను సాధించాలని ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఆశిస్తున్నారు. దేశ స్వాతంత్ర్యానంతరం 1952, 1957, 1962 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రధాని పదవిని మూడుసార్లు చేపట్టిన నెహ్రూ 1964లో కన్నుమూశారు. 2014. 2019 ఎన్నికల్లో బిజెపిని విజయపథాన నడిపించి ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన నరేంద్ర మోడీ 2024లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి పార్టీని గెలిపించి ప్రధానిగా హ్యాట్రిక్ సాధించాలని ఆశిస్తున్నారు. కాగా..మార్నింగ్ కన్సల్ట్ సర్వేలో ప్రధాని మోడీకి 75 శాతం అప్రూవల్ రేటింగ్స్ రాగా మెక్సికన్ అధ్యక్షుడు ఆండ్ర్యూ మాన్యువల్ లోపెజ్ ఒబ్రడార్ 65 శాతం రేటింగ్స్‌తో ద్వితీయ స్థానంలో నిలిచారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ 63 శాతం రేటింగ్స్‌తో మూడవ స్థానంలో నిలిచారు. తగ ఏడాది డిసెంబర్‌లో ఇదే సంస్థ జరిపిన సర్వేలో ప్రధాని నరేంద్ర మోడీ 76 శాతం రేటింగ్స్‌తో అత్యధిక జనాదరణ గల నేతగా నిలిచారు.

### చెడ్డ పేరు తెచ్చే కుట్రలు చేస్తే

## ఇంటికే...

**హైదరాబాద్ ఫిబ్రవరి, 22 ):** రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరపున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందన్నారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తు శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు.

### రైతుల ఉద్యమం వేళ అన్నదాతలకు...

## భారీ గిఫ్ట్

నవ్‌సారి / గుజరాత్: బీజేపీ ప్రభుత్వం ఆలయాలను మాత్రమే కాకుండా పేదలకు కోట్లాది ఇళ్లు నిర్మించినట్టు తెలిపారు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. సొంత రాష్ట్రం గుజరాత్‌లో సుడిగాలి పర్యటన చేసిన మోదీ.. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అమూల్ డెయిరీ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరయ్యారు. వాలినాథ్ ఆలయంలో జరిగే పవిత్రోత్సవంలో పాల్గొన్నారు. ద్వారకలో దేశంలోనే అత్యంత పొడవైన సిగ్నేచర్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రధాని నరేంద్రమోదీ పర్యటనను



పురస్కరించుకుని రాష్ట్రంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాని మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో సుడిగాలి పర్యటన చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల ముందు మెహసానాలో రూ.22,850 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. అమూల్ డెయిర్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరయ్యారు మోదీ. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు మోదీ. గతంతో పోలిస్తే రైతుల సంక్షేమం కోసం అనేక కొత్త పథకాలను తీసుకొచ్చినట్టు తెలిపారు. రైతుల సమస్యలు ఏ విధంగా పరిష్కరిస్తారో తన ప్రసంగంలో వివరించారు. రైతుల ఆదాయం ఎలా పెరుగుతుందో వివరించే ప్రయత్నం చేశారు. నేడు దేశంలో మొత్తం పాల ఉత్పత్తుల టర్నోవర్ రూ. 10 లక్షల కోట్లకు పైమాటే అని మోదీ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా వరి, గోధుమలు, చెరకు కలిపి తయారు చేసిన ఉత్పత్తి మొత్తం టర్నోవర్ రూ.10 లక్షల కోట్లకు చేరడం లేదని అన్నారు. వరి, గోధుమలు, చెరకు పంటలతో రైతులు ఎదగవలసి ఉంటుందని మోదీ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ ఆదాయం పెరగాలంటే పాల ఉత్పత్తి, పండ్లు, కూరగాయల ఉత్పత్తి, గుడ్ల ఉత్పత్తి తదితరాలపై దృష్టి సారించాలని మోదీ సూచించారు. మెహసానాలో భారీ రోడ్‌షో నిర్వహించారు మోదీ. బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

### మార్చి 6న బెంగాల్‌లో...

## ప్రధాని మోడీ పర్యటన



న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బారాసత్‌లో మార్చి 6న ఒక మహిళల ర్యాలీనుద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించే అవకాశం ఉంది. అదే రోజున సందేశ్‌ఖలీకి చెందిన బాధిత మహిళలను కూడా ఆయన కలుసుకునే అవకాశం ఉంది. ఈ విషయాన్ని పశ్చిమ బెంగాల్ బిజెపి అధ్యక్షుడు సుకాంత మజుందార్ గురువారం విలేకరులకు తెలిపారు. సందేశ్‌ఖలి ద్వీపానికి చెందిన మహిళలతో ప్రధాని మోడీ సమావేశమవుతారా అని విలేకరులు ప్రశ్నించంగా పందేశ్‌ఖలికి చెందిన సోదరీమణులు, తల్లులు ప్రధాని మోడీని కలవాలని భావిస్తే తాము తప్పకుండా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. కాగా & కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నిమిత్తం ఫిబ్రవరి 28న పశ్చిమ బెంగాల్ సందర్శించనున్నారు.

### వేసవిలో నీటి సమస్యలపై...

## సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి



**హైదరాబాద్ ఫిబ్రవరి, 22 :** వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాభావంతో జలాశయాలు డెడ్‌స్టోరేజీకి చేరుకున్న నేపథ్యంలో తాగు నీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సాగు నీరు,పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్రంలో జలాశయాల్లో నీటి నిల్వలు, తాగు నీటికి అవసరమైన నీటి పరిమాణంపై అధికారులు గణాంకాలు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ నగరాలు/పట్టణాలు, పల్లెలు,తండాలు, గూడాలు, ఎస్సీ కాలనీలు అనే తేడా లేకుండా ప్రతి నివాస ప్రాంతానికి తాగు నీరు అందేలా సాగు నీరు, పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయ తీరాజ్, తాగు నీటి సరఫరా శాఖలకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## పిసిబిని అభినందించిన మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ : మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ ఏడాది జాతరకు దాదాపు కోటి మంది యాత్రికులు వస్తారని అంచనా. ఈ క్రమంలో జాతరలో ప్రజల సమూహాన్ని ప్రభావితం చేసే వివిధ అంశాలు ప్రధానంగా కారణమవుతాయి. ముఖ్యంగా నీటి కాలుష్యం, వాయు కాలుష్యం , శబ్ద కాలుష్యంతో పాటు పారిశుధ్యం , ప్రజారోగ్య సమస్యలు ప్రధానమైనవి. సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంతంలోకి భక్తులు ప్రవేశించే ముందు మేడారం గ్రామ సమీపంలో జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేయడం ఒకటైతే ఆ వాగు ప్రవాహంలో లక్షలాది మంది భక్తులు స్నానాలు చేయడం మరోటి. దీంతో మేడారం లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వాలంటీర్ల సహాయంతో ఒక సారి వాడి పారేసే ప్లాస్టిక్ నియంత్రణపై ప్రచారం చేస్తూ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. తద్వారా పర్యావరణ పరమైన అవగాహన కల్పించడంతో పాటు జాతర స్థలాన్ని ప్లాస్టిక్స్ రహిత, ఇతర వ్యర్థాలు లేకుండా ఉంచేలా చూస్తోంది. నీటి కాలుష్యం, గాలి కాలుష్యం లేకుండా స్నాన ఘాట్‌ల వద్ద సబ్బులతో స్నానం చేయవద్దని, డిటర్జెంట్‌లతో బట్టలు ఉతకడం వల్ల కాలుష్యం పెరుగుతుందని వెల్లడిస్తోంది. బట్టలు ఉతికి వాగు నీటి నాణ్యతను దిగజార్చవద్దని చెబుతున్నారు. అన్నింటికీ మించి జాతరలో ప్రజారోగ్యం , పర్యావరణాన్ని పరిరక్షించడానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నుండి పర్యావరణ అనుకూలమైన వాటినే వినియోగించుకోవడం ద్వారా జాతరను పరిశుభ్రంగా ఉందచుకుందామంటోంది. ఈ సందర్భంగా అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ మేడారం జాతర స్థలంలో, చుట్టుపక్కల ప్లాస్టిక్ కవర్లు, ఇతర వాడి పారేసే ప్లాస్టిక్‌లను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



### మల్లికార్జున్ ఖర్గేకు...

## జెడ్ ప్లస్ భద్రత

న్యూఢిల్లీ : రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్టా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ జెడ్‌ప్లస్ భద్రత కల్పించింది. ఎన్నికల్లో ప్రధాన విపక్ష నేత ఖర్గే దేశమంతా విస్తృతంగా పర్యటించి ప్రచారం సాగించే అవకాశం ఉన్నందున ఎలాంటి బెదిరింపులు ఎదురు కాకుండా రక్షణ కల్పించాలని ఈనెల మొదట్లో కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం తీసుకుందని సంబంధిత అధికార వర్గాలు గురువారం వెల్లడించాయి. జెడ్‌ప్లస్ కేటగిరి భద్రత కింద 30 సిఆర్‌పిఎఫ్ కమాండోలు మూడు షిఫ్టుల వారీగా 24 గంటలూ రక్షణ కల్పిస్తారు.

## సంపాదకీయం

### గ్రంథాలయ డిజిటలీకరణ వైతాళికుడు

'విజ్ఞాన సమాజ నిర్మాణానికి కావలసింది సమాచారం అందరికీ అందుబాటులోకి రావడం' అన్నది ప్రొఫెసర్ ఇనుకొండ రామారెడ్డి లక్ష్యం. 'విశ్వవిద్యాలయాల గ్రంథాలయాల్లో ఉన్న జ్ఞానసంపద డిజిటల్ గ్రంథాలయాల ద్వారా ప్రజలకు చేరాలి' అన్నది ఆయన ధ్యేయం. జనవరి 30న మరణించిన రామారెడ్డి భారత విశ్వవిద్యాలయాల గ్రంథాలయాలలో మొట్టమొదటిసారిగా ఆటోమేషన్, డిజిటలీకరణలకు శ్రీకారం చుట్టారు.ప్రొఫెసర్ ఇనుకొండ రామారెడ్డి 1943 మే 5న కరీంనగర్ జిల్లా, తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1966లో ప్రారంభించిన గ్రంథాలయ శాస్త్ర డిప్లొమా కోర్సు మొదటి బ్యాచ్‌లో చేరిన నలుగురు విద్యార్థుల్లో రామారెడ్డి ఒకరు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ పట్టా పొందిన తరువాత ధార్వాడ్‌లోని కర్నాటక విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఎల్.ఎస్సీ, పిహెచ్.డి పూర్తిచేశారు. గ్రంథాలయ శాస్త్ర నిపుణుడిగా రామారెడ్డి వృత్తి ప్రస్థానం 1966లో ప్రారంభమైంది. 1966 జనవరి నుంచి 1970 దాకా ఉస్మానియా మెడికల్ కళాశాలలో గ్రంథ పాలకుడిగా పనిచేశారు. 1970–1978 మధ్య కాలంలో తొమ్మిదేళ్ళపాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. 1978 జనవరి మాసంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ సర్వీస్‌లో చేరిన ప్రొఫెసర్ రామారెడ్డి అధికారికంగా 2005లో పదవీ విరమణ పొందారు. అయితే అప్పటి ఉపకులపతి ప్రొఫెసర్ హరినారాయణ కోరిక మేరకు 2006 జనవరి 7వ తేదీ వరకు విధి నిర్వహణలో కొనసాగారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని ఇందిరాగాంధీ స్మారక గ్రంథాలయంలోని కార్యకలాపాలన్నింటిని అక్కడ అందుబాటులో ఉన్న సిబ్బంది సమన్వయంతో 1995 నాటికి కంప్యూటరీకరణ పూర్తి చేయించారు. 1989లో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి మొదటి కంప్యూటర్‌ను రామారెడ్డి కొన్నారు. అక్కడి కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ సహకారంతో ప్రొఫెసర్ నాగరాజారావు రూపొందించిన ప్రోగ్రాం ఆధారంగా గ్రంథాలయాన్ని ఆటోమేషన్ చేయించడం మొదలుపెట్టారు. 1995 సంవత్సరాంతానికి సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి 1.5 లక్షల పుస్తకాల డాటాబేస్‌ను సిద్ధం చేశారు. 1996 నుంచి కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని ఇందిరాగాంధీ స్మారక గ్రంథాలయంలోని గ్రంథాలన్నీ పూర్తిగా ఆటోమేటెడ్ అయి, ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. జనరల్ కౌన్సిల్‌కి భారతదేశ విశ్వవిద్యాలయాల నుంచి ఎంపికైన మొట్టమొదటి సభ్యుడు రామారెడ్డి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని హిందీ, తెలుగు మరియు ఉర్దూ ప్రచురణలను ఫార్మెట్‌లో అప్‌లోడ్ చేశారు. ఒక్కొక్క అప్‌లోడెడ్ రికార్డుకి మూడు డాలర్ల చొప్పున వసూలు చేయడం ద్వారా విశ్వవిద్యాలయానికి ఆర్థిక పరిపుష్టిని కల్పించారు. బయటివారి నిధులతో ఒక నమూనా డిజిటల్ గ్రంథాలయాన్ని వృద్ధి చేశారు. గ్రంథాలయాల సిబ్బందికి ఆటోమేషన్ మరియు నెట్‌వర్కింగ్‌లో శిక్షణ అవసరాన్ని గుర్తించిన రామారెడ్డి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ అధికారులను ఒప్పించి 1998 నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్స్ ఇన్ లైబ్రరీ ఆటోమేషన్, నెట్‌వర్కింగ్ ఏడాది కోర్సును ప్రారంభింపజేశారు. గ్రంథాలయ సిబ్బందితో ప్రతి నెలా సమావేశాలు నిర్వహించడం, మధ్యస్థాయి సిబ్బందితో కార్యాచరణపై చర్చించడం, కిందిస్థాయి ఉద్యోగులను ప్రేరేపించడం, పని వికేంద్రీకరణ రామారెడ్డి విజయ రహస్యాలు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆటోమేటెడ్, డిజిటల్ గ్రంథాలయంలో 28 ఏళ్ళ సుదీర్ఘ కాలంపాటు బాధ్యతలు నిర్వహించిన రామారెడ్డి 2007 ఏప్రిల్‌లో థాయ్‌లాండ్‌లోని మహాసరఖమ్ విశ్వవిద్యాలయంలోని ఇన్ఫర్మాటిక్స్ విభాగంలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా అధ్యాపక బాధ్యతలు చేపట్టారు. 'గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడికి ప్రాయోగిక పరిజ్ఞానం, బోధనాంశంపై సాధికారత, విద్యార్థులు యథార్థాన్ని అవగాహన చేసుకునే విధంగా ఉదహరణలు చెప్పడం, గ్రంథాలయ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే సామర్థ్యం అవసరం' అని ప్రొఫెసర్ రామారెడ్డి భావన. 2012 నుంచి టీసీఎస్, ముంబైకి విజిటింగ్ అధ్యాపకుడిగా పనిచేశారు. 2015 నుండి కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయానికి గ్రంథాలయ సలహాదారుడిగా ఉన్నారు. ముంబైలోని ఎస్ఎన్‌డిటి మహిళా విశ్వవిద్యాలయం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ హిల్ యూనివర్సిటీ, కర్ణాటక విశ్వవిద్యాలయం, ఆంధ్ర విశ్వవిద్యాలయాల గ్రంథాలయ శాస్త్ర విభాగాల పాఠ్యప్రణాళికా మండలుల సభ్యుడిగా కొనసాగారు. డా. బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి డిజిటల్ గ్రంథాలయాల పాఠ్యగ్రంథాలకు సంపాదకుడిగా వ్యవహరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్రంథాలయశాఖ పూర్వవిద్యార్థిగా రామారెడ్డి విశ్వవిద్యాలయం పట్ల, మరీ ముఖ్యంగా గ్రంథాలయశాఖ పట్ల ఎంతో ఆత్మీయంగా ఉండేవారు.

# గైర్హాజరైన 16 మంది కౌన్సిలర్లు

## - చైర్మన్, వైస్ చైర్ పర్సన్ లపై అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించిన ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శ్యాంప్రకాశ్




**శామీర్ పేట, (గరుడ వార్త) :** చైర్మన్, వైస్ చైర్మన్ లపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. అవిశ్వాస తీర్మానానికి మొత్తానికి మొత్తం కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ వాణి వీరారెడ్డి ల పై ఈనెల 5న మున్సిపల్ కు చెందిన 11మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లకు అవిశ్వాస తీర్మానం దరఖాస్తును అందజేశారు. మున్సిపల్ లోని మొత్తం కౌన్సిలర్లు 16 మంది ఉండగా 11 మంది కౌన్సిలర్లు పూజ భరత్(కాంగ్రెస్), పోలమొల్ల పాండు(బీఆర్ఎస్), సింగిరెడ్డి రజని (కాంగ్రెస్), సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి (కాంగ్రెస్), రాజు యాదవ్ (బీఆర్ఎస్), గుంతల లక్ష్మి(బీఆర్ ఎస్), కోమటిపల్లి సురేష్(బీఆర్ఎస్), కోనేరు నర్సింగరావు(బీఆర్ఎస్), బక్కోళ్ల యాదమ్మ(బీఆర్ఎస్), కోడిమల ఉమా ఆంజనేయులు(బీఆర్ఎన్), ఉమా శ్రీనివాస్(బీఆర్ఎస్) లు సంతకాలు చేసి చైర్మన్, వైస్ చైర్ పర్సన్ లపై అవిశ్వాసానికి దరఖాస్తులను సమర్పించారు.

**గైర్హాజరైన కౌన్సిలర్లు....**

మల్కాజ్గిరి ఆర్డిఓ శ్యాంప్రకాశ్ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరిస్తూ గురువారం ఉదయం 11 గంటలకు తూముకుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు వైస్ చైర్ పర్సన్ పన్నాల వాణి వీరారెడ్డి ల పై అవిశ్వాస తీర్మానం కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలోకి ఏ ఒక్క కౌన్సిలర్ హాజరు కాలేదు. 16 మంది కౌన్సిలర్లు గాను అవిశ్వాసానికి దరఖాస్తు చేసిన 11మంది మెజార్టీ కౌన్సిలర్లలో ఏ ఒక్క కౌన్సిలర్ అవిశ్వాస తీర్మానానికి హాజరై వ్యతిరేకించలేదు. మొత్తం కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి గైర్హాజరయ్యారు. దీంతో సాయంత్రం 3. 30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శ్యాంప్రకాష్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, తాసిల్దార్ యాదగిరి రెడ్డిలతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మాట్లాడుతూ... తూముకుంట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్ లపై 11 మంది కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని అధికారికంగా ప్రకటించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు, కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి ప్రక్రియను ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.

**వీగిన అవిశ్వాసం కొనసాగుతున్న చైర్మన్, వైస్ చైర్మన్లు..**

11 మంది మెజార్టీ కౌన్సిలర్ల ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో తూముకుంట మున్సిపల్ చైర్మన్ గా రాజేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ గా వాణి వీరారెడ్డిలు పదవుల్లో కొనసాగ నున్నారు.

**నమ్మించినట్టేట ముంచిన కాంగ్రెస్ కౌన్సిలర్ పూజ భరత్ అంటూ ఆరోపణ, ఆవేదన...**

తూముకుంట మున్సిపల్ కు చెందిన 1వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ పూజా భరత్ నట్టేట ముంచినట్లు 4వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రజనీల తో పాటు ఇతర కౌన్సిలర్లు ఆరోపిస్తూ వినూత్నంగా పోస్టర్లను పట్టుకొని నిరసన చేశారు. అవిశ్వాస తీర్మానంలో తమకు పూర్తి మద్దతు ఇస్తానని తమ వద్ద కౌన్సిలర్ పూజ భరత్ కొంత మొత్తాన్ని తీసుకొని గైర్హాజరై మోసానికి పాల్పడినట్లు ఆరోపించారు. పూజా భరత్ దొంగ అని పోస్టర్లు పట్టుకొని నిరసన ర్యాలీ నిర్వహించారు. అవిశ్వాసానికి అవసరమైన 11 మందిలో పదిమంది కౌన్సిలర్లు ముందు నుంచి పూర్తి మద్దతునిచ్చినట్లు ఒక కౌన్సిలర్ పూజ భరత్ తమకు మద్దతు ఇవ్వకుండా మోసం చేయడంతో తాము పెట్టిన అవిశ్వాస తీర్మానం విగిపోయిందని ఆరోపిస్తూ కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, రజని, ఇతర కౌన్సిలర్లు మీడియాకు వెల్లడించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తూముకుంటలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలర్ పూజా భరత్ దొంగలు, మోసగాళ్ల అంటూ వారు పోస్టర్లను పట్టుకొని డప్పు చప్పుళ్ళతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలర్ పూజా భరత్ ఇంటి ముందు సైతం డప్పు చప్పుళ్ళతో నిరసన ప్రదర్శన చేశారు.




# మన నీటి వాటా విషయంలో రాజీపడం

హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో మనకు తీవ్ర అన్యాయం జరగడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీపడేది లేదని మంత్రి స్పష్టంచేశారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా గురించి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, తెలంగాణ ప్రాజెక్టులను కృష్ణానదీయాజమాన్య బోర్డుకు అప్పగించబోమని అసెంబ్లీ తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణా జలాల వాటాను 299: 512 టీఎంసీలుగా 2015 నుంచి 2023 వరకు ఒప్పుకొని ఇప్పుడు వారు చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు 50:50 నీటి వాటాపై పోరాడాలని తమకు నీతులు చెపుతున్నారని ధ్వజమెత్తారు. ఏపి కేటాయింపును మించి వాడుకుందని, ఈ 299 టిఎంసిలను కూడా తొమ్మిదిన్నర ఏండ్లలో ఏ సంవత్సరం కూడా పూర్తిగా వినియోగించు కోలేకపోవడానికి గత ప్రభుత్వం వైఫల్యం కారణం కాదా అని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరగడానికి కారణం కేసిఆరేనని మంత్రి జూపల్లి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కువ నీళ్లు



వాడుకుంటున్నా.. అప్పట్లో ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న కేసీఆర్ పట్టించుకోలేదన్నారు.

రైతులపాలిట కెసిఆర్, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన బిఆర్ఎస్ నేతలు ద్రోహులుగా నిలిచిపోతారని విమర్శించారు. కృష్ణా జలాల వినియోగ సామర్థ్యం పెంచటంలో గత కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దక్షిణ తెలంగాణ దారుణంగా మోసపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులోనూ వివక్ష చూపారని, ప్రాజెక్ట్ ల కింద కాలువల పనులను చేపట్టకపోవడం, ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు. కాల్వలు, పిల్ల కాల్వల పనులను కూడా పూర్తి చేయలేదని, ఇప్పటివరకు చివరి ఆయకట్టుకు నీరందించలేకపోయారని అన్నారు. చేసిందంత చేసి బీఆర్ఎస్ నేతలు ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ మేరకు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జాహ్నవి కేసులో అమెరికా కోర్టు తీర్పు..!

# ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్





హైదరాబాద్: అమెరికాలో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందులను తన వాహనంతో ఢీకొట్టి చంపిన అమెరికన్ పోలీస్‌పై సరైన ఆధారాలు లేవంటూ అమెరికా కోర్టు విడుదల చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంలో అమెరికా రాయబార కార్యాలయం వెంటనే జోక్యం చేసుకొని అమెరికా ప్రభుత్వ వర్గాలతో మాట్లాడి జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కేటీఆర్ కోరారు. విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జయశంకర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకొని, అమెరికా ప్రభుత్వంతో మాట్లాడి స్వతంత్రంగా ఎలాంటి పక్షపాతం లేకుండా విచారణ జరిగేలా ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనేక ఉన్నత లక్ష్యాలతో అమెరికా వెళ్లి ఈ ప్రమాదంలో చనిపోవడం అత్యంత విషాదకరమని.. ఆమెకి జరగాల్సిన న్యాయం జరగకుండా కేసు తేలిపోవడం అంతకన్నా బాధాకరమన్నారు. గత సంవత్సరం జనవరిలో సియాటెల్ నగరంలో కెవిన్ డేవ్ అనే పోలీస్ అధికారి 115 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న తన కారు ఢీకొనడంతో జాహ్నవి మరణించింది. అయితే ఆ సంఘటన జరిగిన వెంటనే పోలీస్ అధికారి జరిగిన ప్రమాదం గురించి బాధపడకుండా.. వర్ణ వివక్షతో మాట్లాడుతున్న వీడియో వెలుగు చూసింది. దీంతో ఆ పోలీస్ అధికారి కావాలనే ఢీకొట్టి చంపారని.. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

## మేడారం జాతరకు అంతర్జాతీయ గుర్తింపు కోసం ప్రయత్నిస్తాం: కిషన్ రెడ్డి



ములుగు: మేడారం జాతరకు అంతర్జాతీయ గుర్తింపు కోసం రాబోయే రోజుల్లో ప్రయత్నిస్తామని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. రేపు చాలా మంది కేంద్రమంత్రులు అమ్మవార్ల దర్శనానికి వస్తారని పేర్కొన్నారు. గురువారం మేడారంలో సమ్మక్కసారలమ్మ అనే వన దేవతలను కిషన్ రెడ్డి దర్శించుకున్నారు. మేడారంలో నిలువెత్తు బంగారం ఆయన సమర్పించారు. అనంతరం మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడారు. మేడారం జాతరను జాతీయ పండుగగా నిర్వహించాలని చాలా మంది అడుగుతున్నారని, జాతీయ పండుగ అనే విధానం ఎక్కడా లేదని కిషన్ రెడ్డి చెప్పారు. ములుగులో గిరిజన వర్సిటీ తాత్కాలిక క్యాంపస్ ఏర్పాటు చేస్తామని, వర్సిటీ క్యాంపస్ ఏర్పాటు చేసి ఈ ఏడాదే ప్రవేశాలకు అనుమతి ఇస్తామని, ములుగులో గిరిజన వర్సిటీ క్యాంపస్ ఏర్పాటు అమ్మవార్ల దయ అని తెలియజేశారు. వర్సిటీ భవనాలకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేస్తారని, యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో క్యాంపస్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, వర్సిటీలో ఎక్కువ సీట్లు తెలంగాణ విద్యార్థులకే ఇస్తామన్నారు. హైదరాబాద్ కేంద్రీయ వర్సిటీ ఆధ్వర్యంలో గిరిజన వర్సిటీ ఉంటుందని ఆయన వివరించారు.

# సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు సూచించారు. గురువారం డా. బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వరంగల్ లో 2100 పడకల , నగరంలోని అల్వాల్ లో నిర్మిస్తున్న 1200 బెడ్స్, ఎల్బీనగర్‌లో నిర్మిస్తున్న 1000 పడకలు, సనత్ నగర్‌లో నిర్మిస్తున్న వెయ్యి పడకల సామర్థ్యం కలిగిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతితో పాటు ఎర్రమంజిల్‌లోని నిమ్స్ ఆసుపత్రి



2వేల బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న విస్తరణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్ అండ్ బి శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పనులపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రిలో నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే తక్షణం ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు కృషి చేయాలని సూచించారు. వివిధ జిల్లాల నుండి హైదరాబాద్ నగరానికి మెరుగైన వైద్య సేవల కోసం వచ్చే రోగులకు అందించే చికిత్సలపై టెక్నికల్ కమిటీని నియమించాలని పేర్కొన్నారు. టెక్నికల్ కమిటీ సూచించిన విధంగా ఆయా ఆస్పత్రులలో స్పెషాలిటీ సేవలను, చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.

# ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ కన్నుమూత




ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. పాపులర్ 'బినాకా గీత్ మాలా' కార్యక్రమం వెనుక ఉండే వాయిస్ ఆయనేదే. ఈ కార్యక్రమం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చిపెట్టింది. ఆయనకు ప్రస్తుతం 90 ఏళ్ల వయసు. మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటినా ఆస్పత్రికి తరలించినట్లు ఆయన కుమారుడు రాజిల్ సయానీ తెలిపారు. రాత్రి ఏడు గంటల సమయంలో తుది శ్వాస విడిచినట్లు చెప్పారు. ఆయన రేడియోలో తనను తాను 'నమస్కార్ భాయి యోం ఔర్ బెహ్నో, మై ఆప్కా దోస్త్ అమీన్ సయానీ బోల్ రహా హూన్' అనే డైలాగ్‌తో పరిచయం చేసుకునేవారు. ఇదే ఆయన్ను ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడమే గాక మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆయన డిసెంబర్ 21, 1932న ముంబైలో సాహితీవేత్తల కుటుంబంలో జన్మించారు. కాగా, ఆయన మృతి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రముఖ టెలివిజన్ రాజ్‌దీప్ సర్దేశాయి అమీన్ సయానీని ఉద్దేశించి ఓ లెజెండర్ గాత్రం మన నుంచి దూరమయ్యింది.

# తీవ్ర ముప్పులో వేలాది చిత్తడి నేలలు



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా వేలాది చిత్తడి నేలలు ప్రతిరోజూ తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయని, పర్యావరణపరంగా ఎంతో కీలకమైన చిత్తడి నేలలను రక్షించుకోవడం చాలా అవసరమని కాంగ్రెస్ నాయకులు, కేంద్ర పర్యావరణ శాఖ మాజీ మంత్రి జైరాం రమేష్ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఖాతాలో రమేష్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 80 రామ్‌సర్ క్షేత్రాలు ఉన్నాయని, గరిష్టంగా తమిళనాడులో 16, ఉత్తరప్రదేశ్‌లో 10 ఉన్నాయని అన్నారు. చిత్తడి నేలలు రక్షణపై 1971లో ఇరాన్ దేశంలోని రామ్‌సర్ పట్టణంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో భారత్ సంతకం చేసింది. ఈ సమావేశానికి భారత ప్రతినిధిగా ప్రముఖ పక్షి శాస్త్రవేత్త సలీం అలీని అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ పంపారు. అప్పటి నుంచి చిత్తడి నేలలను 'రామ్‌సర్ క్షేత్రాలు'గానూ పేర్కొంటారు. 'ఇది ఎలా జరిగిందో నా పుస్తకం 'ఇందిరా గాంధీ: ఎ లైఫ్ ఇన్ నేచర్'లో వివరించాను' అని జైరార రమేష్ తెలిపారు. ఒడిషాలోని చిలికాను 1981 అక్టోబర్ 1న దేశంలో తొలి రామ్‌సర్ క్షేత్రంగా గుర్తించారని ఆయన గుర్తుచేశారు.

# నావల్నీ మృతదేహాన్ని అప్పగించండి....



**మాస్కో :** ఇటీవల అనుమానాస్పద స్థితిలో మరణించిన రష్యా ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ మృతదేహాన్ని అప్పగించాలని అధ్యక్షుడు పుతిన్‌కు మృతుడి తల్లి ల్యూడ్మిలా నావల్నయా విజ్ఞప్తి చేశారు. గౌరవప్రదంగా తన కుమారుడికి అంత్యక్రియల్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. గత శనివారం నుంచీ నావల్నీ మృతదేహం కోసం ఎదురుచూస్తున్న ఆమె ఆర్కిటిక్ పీనల్ కాలనీలోనే ఉన్నారు. నావల్నీ శుక్రవారం మరణించిన సంగతి తెలిసిందే. 'ఐదు రోజులైనా నా కుమారుడి మృతదేహాన్ని చూడలేకపోయా. వారు మృతదేహాన్ని అప్పగించడం లేదు. ఎక్కడ ఉందో కూడా అధికారులు చెప్పడం లేదు' అని ఆమె తెలిపారు. 'నేను మిమ్మల్ని కలిసే అవకాశం లేనంత దూరంలో ఉన్నా. ఈ విషయంలో మీదే అంతిమ నిర్ణయం. నా కుమారుడి మృతదేహాన్ని అప్పగించండి. గౌరవప్రదంగా అంత్యక్రియలను నిర్వహిస్తాం' అని ఒక వీడియోలో నావల్నియా పుతిన్‌కు విజ్ఞప్తి చేశారు. అలెక్సీ నావల్నీ అనుమానాస్పద మృతికి నిరసనగా రష్యాపై భారీ ఆంక్షలను విధిస్తామని అమెరికా స్పష్టం చేసింది. వచ్చే శుక్రవారం ఆంక్షల వివరాలను వెల్లడిస్తామని జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి జాన్ కిర్బీ మంగళవారం తెలిపారు.

# ఢిల్లీ, పుణెలో రూ.2,500 కోట్ల విలువైన ఎండీ పట్టివేత...



**పుణె :** దేశ రాజధాని ఢిల్లీ, పుణెలో నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో దాదాపు 1,100 కిలోల నిషేధిత డ్రగ్ మెఫెడ్రోన్(ఎండీ)ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా మ్యావ్ మ్యావ్ అని పిలువబడే దీని విలువ రూ. 2,500 కోట్లు ఉంటుందని పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం.. పుణెలో ముగ్గురు డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు 700 కిలోల మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకోవడంతో ఈ ఆపరేషన్ ప్రారంభమైంది. నిందితుల విచారణ అనంతరం ఢిల్లీలోని హౌజ్ ఖాస్ ప్రాంతంలో దాడులు నిర్వహించి 400 కిలోల సింథటిక్ ఉద్దీపనను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా పుణెలోని కుర్‌కుంభ ఎమ్ఐడీసీ ప్రాంతంలో ని ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లో 700 కిలోల డ్రగ్‌ను సీజ్ చేశారు. కాగా మహారాష్ట్రలో ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ పట్టుబడటం ఇదే తొలిసారి. అంతేగాక దేశంలోనే అత్యంత ముఖ్యమైన డ్రగ్స్ బస్ట్‌లలో ఒకటి. ఈ ఘటనపై పుణె పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఆపరేషన్‌కు సంబంధించి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా.. వీరిలో ముగ్గురు కొరియర్ బాయ్స్‌తోపాటు మరో ఇద్దరు ప్రస్తుతం విచారణలో ఉన్నట్లు తెలిపారు. ఫార్మా ప్లాంట్ ఓనర్‌ను అరెస్టు చేశామని, భీంజీ అలియాస్ అనిల్ పరశు రాం, కెమికల్ ఇంజినీర్ యువరాజ్ బబన్ భుజ్‌భాయ్‌కు దీంతో సంబంధం ఉందని పేర్కొన్నారు. పుణె బృందం ఢిల్లీ వెళ్లి స్థానిక పోలీసుల సాయంతో అక్కడ దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ రాకెట్‌లో కొందరు విదేశీయులు, విదేశాల్లోని భారతీయుల హస్తం కూడా ఉన్నట్లు తాము గుర్తించామని చెప్పారు. డగ్స్‌ను ప్యాక్ చేయడానికి నిందితులు ఉప్పు గోదాములను వినియోగించినట్లు పేర్కొన్నారు. ఇక మెఫెడ్రిన్ తయారీ, విక్రయంపై పూర్తిస్థాయిలో నిషేధం ఉంది. దీనిని ఉల్లంఘిస్తే ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చు.

పుణెలో ముగ్గురు డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు 700 కిలోల మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకోవడంతో ఈ ఆపరేషన్ ప్రారంభమైంది. నిందితుల విచారణ అనంతరం ఢిల్లీలోని హౌజ్ ఖాస్ ప్రాంతంలో దాడులు నిర్వహించి 400 కిలోల సింథటిక్ ఉద్దీపనను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా పుణెలోని కుర్‌కుంభ ఎమ్ఐడీసీ ప్రాంతంలో ని ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లో 700 కిలోల డ్రగ్‌ను సీజ్ చేశారు. కాగా మహారాష్ట్రలో ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ పట్టుబడటం ఇదే తొలిసారి.

# కాల్పుల విరమణకు మళ్లీ మోకాలడ్డిన అమెరికా



న్యూయార్క్: గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అరబ్ దేశాల మద్దతుతో అల్జీరియా మంగళవారం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. దీంతో బైడెన్ ప్రభుత్వ అసలు నైజం మరోసారి బయటపడింది. కాల్పుల విరమణ పాటించాలని తాను చెబుతున్నా నెతన్యాహు వినడం లేదన్నట్టు పోజు పెట్టిన బైడెన్ ప్రభుత్వం భద్రతా మండలిలో ఈ తీర్మానాన్ని అడ్డుకోవడం ద్వారా తన అసలు రంగును బయటపెట్టుకుంది. ఇందుకు అది చెప్పిన కారణం చాలా విడ్డూరంగా ఉంది. సున్నితమైన చర్చలను అనిశ్చితిలోకి నెట్టడం ఇష్టం లేకనే ఈ తీర్మానానికి తాము మద్దతు ఇవ్వలేమని చెప్పింది. అంతటితో ఆగలేదు. తీర్మానం ఓటింగ్‌కు పెట్టిన తీరు బాధ్యతారాహిత్యమని ఐరాసలో అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్‌ఫీల్డు పేర్కొన్నారు. అల్జీరియా ప్రతిపాదించిన ఆ తీర్మానంలో ఏమున్నదంటే, గాజాలో పౌరుల ప్రాణాలను కాపాడేందుకు అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్, హమాస్ రెండూ పాటించాలని, పాలస్తీనా పౌరులను బలవంతంగా ఖాళీ చేయించడాన్ని తిరస్కరించాలని చెప్పింది. అలాగే అక్టోబర్7న హమాస్ దాడి చేసి బందీలుగా పట్టుకెళ్లిన వారిని బేషరతుగా విడుదలజేయాలని కోరింది. ఇజ్రాయిల్ ఏకపక్షంగా సాగిస్తున్న దురాక్రమణపూరిత యుద్ధంలో ఇంతవరకు 29,092 మంది చనిపోయారు. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, పిల్లలేనని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# అరబ్ ప్రాంతంలో పెచ్చరిల్లుతోన్న నిరుద్యోగం!



**బీరుట్ :** అరబ్ ప్రాంతంలో నిరుద్యోగం పెచ్చరిల్లుతోందని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) పేర్కొంది. 2024లో ఈ నిరుద్యోగం రేటు 9.8 శాతంగా వుండగలదని భావిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు అరబ్ లేబర్ మార్కెట్‌లో పరిస్థితులు అత్యంత 'సంక్లిష్టం'గా వున్నందున అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని పిలుపిచ్చింది. అరబ్ జాతీయులు, శరణార్ధుల మధ్య తేడాలు చూపడం, గల్ఫ్ సహకార మండలి (జిసిసి) దేశాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య తేడాలుండడం వంటి కారణాలు ఇందుకు కారణమని నివేదిక పేర్కొంది. జిసిసియేతర దేశాలకు, అస్థిరత, ఘర్షణలు, సంక్షోభాలు, బలహీనమైన ప్రైవేటు రంగం, జనాభా ఒత్తిళ్ళు వంటి ఇతర కారణాలు కూడా వున్నాయని నివేదిక పేర్కొంది. అరబ్ దేశాల ఉపాధి, సామాజిక దృక్పథం – ధోరణులు 2024 పేరుతో ఐఎల్ఓ ప్రాంతీయ డైరెక్టర్ జరదత్ ఈ నివేదికను విడుదల చేశారు. లేబర్ మార్కెట్లలో అవకాశాలను పెంచడానికి అనుసరించాల్సిన పరిష్కారాలను గుర్తించడంలో ఈ నివేదిక ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు జరదత్ తెలిపారు. అంతేకాకుండా అరబ్ ప్రాంత వ్యాప్తంగా శాంతి, సుస్థిరతలు నెలకొనడానికి కూడా దోహదపడుతుందని అన్నారు. ఉపాధి కావాలనుకునేవారికి అత్యంత నాణ్యమైన ఉద్యోగాలను ఉత్పత్తి చేయడంలో ఆర్థిక వ్యవస్థల అశక్తత వల్లనే ఉపాధి రంగానికి పలు సవాళ్ళు ఎదురవుతున్నాయని నివేదిక పేర్కొంది. పర్యవసానంగా సగానికి పైగా కార్మికులు అనియత, అభద్రత కలిగిన ఉద్యోగాల్లో వుంటున్నారని, వారికి ఎలాంటి సామాజిక భద్రత లేదా ఇతర ప్రయోజనాలు లేవని ఆ నివేదిక పేర్కొంది.

# మారిషస్‌లో తెలుగు వెలుగు...!

ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్ పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలు గా కలిగి ఉంది. 1630 – 1710 డచ్ కాలనీగా 1715 – 1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూ యిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది. రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 – 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో – మారిషియన్లు అని పిలుస్తారు. ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషకు 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికెట్ మొదలైనవి. 1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతు న్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి. మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగు భాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవ తరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుం డటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం. మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్య లో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వ భాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చు కోవడంతో పాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం. మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్య పఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు. మారిషస్ దీవిలో తెలుగు భాషోన్న తికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి "సంజీవ నరసింహ అప్పడు" పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్. మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియా శీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది.

# చిగురిస్తున్న 'ఇండియా'




న్యూఢిల్లీ: కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని గద్దె దింపడమనే ఏకైక లక్ష్యంతో కూటమిగా ఏర్పాటయిన ప్రతిపక్ష పార్టీలు ఆ దిశగా పురోగతి సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. గత ఏడాది జూన్‌లో 'ఇండియా' కూటమిగా ఏర్పడిన విపక్షాలు ఆ తర్వాత సీట్ల సర్దుబాటు విషయంతో కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుతో విసిగి పోయి ఒకదాని తర్వాత ఒకటిగా వేరు కుంపట్లు పెట్టుకోవడం మొదలుపెట్టాయి. దీంతో కూటమి మనుగడే ప్రశ్నార్థకమయింది. ముందుగా కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బీహార్ ముఖ్యమంత్రి, జెడి(యు) అధ్యక్షుడు నితీశ్ కుమార్ కాంగ్రెస్, ఆర్‌జెడిలతో కూడిన 'మహా ఘట్‌బంధన్'కు గుడ్‌బై చెప్పి తిరిగి బిజెపితో జతకట్టడంతో ఆ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అదే సమయంలో కూటమిలో ప్రధాన భాగస్వాములయిన బెంగాల్‌లో మమత పార్టీ తృణమూల్ కాంగ్రెస్, యుపిలో అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాది పార్టీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ తమ తమ రాష్ట్రాల్లో ఒంటరిగానే బరిలోకి దిగుతామని ప్రకటించి కాంగ్రెస్ పార్టీని డిఫెన్స్‌లో పడేశాయి.

అయితే కేవలం వారాల వ్యవధిలోనే రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు ఆ పార్టీలు ఒక్కటొక్కటిగా తిరిగి కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుకు సిద్ధమవుతున్నాయి. ఈ విషయంలో అందరికన్నా అఖిలేశ్ ఓ అడుగు ముందుకేసి కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటును ఖరారు చేసుకున్నారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా యుపిలో ఎక్కువ స్థానాలను గెలుచుకు తీరాల్సిందే. 80 లోక్‌సభ స్థానాలున్న ఈ రాష్ట్రంలో గత రెండు లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలను దక్కించుకుని తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగింది. ఇప్పుడు అయోధ్యలో రామాలయ నిర్మాణం, రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల కారణంగా అది ఓటర్లకు మరింత చేరువ అవుతోందని రాజకీయ విశ్లేషకుల అంచనా. మరో వైపు మాజీ ముఖ్యమంత్రి , బిఎస్‌పి అధినేత్రి మాయావతి రాష్ట్రంలో తాము ఏ పార్టీతోను పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించేశారు. ఈ పరిస్థితుల్లో మొన్నటిదాకా పొత్తుల విషయంలో బెట్టు చేస్తూ వచ్చిన కాంగ్రెస్, ఎస్‌పిలు రెండూ కూడా కలిసి పోటీ చేయడం వల్ల ఇరువురికీ లాభమనే వాస్తవాన్ని గ్రహించాయి.

కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ స్వయంగా రంగంలోకి దిగి అఖిలేశ్‌తో చర్చలు జరపడంతో రెండు పార్టీల మధ్య పొత్తు ఖరారయిందన్న వార్తలు వచ్చాయి. దీంతో సీట్ల సర్దుబాటు తేలేదాకా యుపిలో జరుగుతున్న రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనేది లేదని భీష్మించుకు కూర్చున్న అఖిలేశ్ ఇప్పుడు యాత్రలో పాల్గొంటానని ప్రకటించడం విశేషం. ఇది రెండు పార్టీల కార్యకర్తలకు నైతిక బలాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు. మరోవైపు కేజ్రీవాల్ 'ఆప్' పరిస్థితి కూడా దాదాపుగా ఇలాగే ఉంది. ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తామని ఏకపక్షంగా ప్రకటించిన ఆ పార్టీ పంజాబ్‌లో కూడా తాము ఒంటరిగానే బరిలోకి దిగుతామని చెప్పి కాంగ్రెస్‌ను పూర్తిగా ఆత్మరక్షణలో పడేసింది. అయితే గత కొద్ది రోజులగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేజ్రీవాల్‌ల మధ్య అనేక దఫాలు చర్చలు జరగడంతో ఇప్పుడు 'ఆప్' మెట్టు దిగి వచ్చింది. ముందుగా ఢిల్లీలో సీట్ల సర్దుబాటుకు సంబంధించి ఇరు పార్టీల మధ్య ఒప్పందం కుదిరినట్లు, ఆప్ నాలుగు స్థానాల్లో, కాంగ్రెస్ మూడు చోట్ల పోటీ చేయడానికి అంగీకరించినట్లు తెలుస్తోంది.

అలాగే గోవా, హర్యానా, గుజరాత్ రాష్ట్రాలకు సంబంధించి కూడా ఈ రెండు పార్టీల మధ్య అంగీకారం కుదిరినట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటించనప్పటికీ మోడీ సొంతరాష్ట్రమైన గుజరాత్‌లో ఆప్ భరూచ్, భావ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయనుండగా, మిగతా 24 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుంది. ఈ రెండు స్థానాలకు ఆప్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించింది. అలాగే పది లోక్‌సభ స్థానాలున్న హర్యానాలో ఆప్ ఒక చోట పోటీ చేయవచ్చని తెలుస్తోంది. కేంద్రపాలిత ప్రాంతమయిన చండీగఢ్ లోక్‌సభ స్థానంలోనూ కాంగ్రెస్ బరిలో ఉంటుంది. అయితే 'ఆప్' అధికారంలో ఉన్న పంజాబ్‌లో మాత్రం ఇంకా ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై ఇంకా చర్చలు జరగలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 13 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ 8 చోట్ల విజయం సాధించగా ఆప్ ఒక్క చోట మాత్రమే గెలుపొందింది. అయితే ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 'ఆప్' అనూహ్యంగా తిరుగులేని విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. మారిన రాజకీయ పరిస్థితులతో ఆ పార్టీ రాష్ట్రంలో మెజారిటీ స్థానాలకోసం పట్టుబడుతోంది. అయితే ఇప్పుడు పంజాబ్ విషయంలో కూడా ఇరు పార్టీలు ఓ మెట్టు దిగి సీట్ల సర్దుబాటుకు అంగీకరించే అవకాశం లేకపోలేదని విశ్లేషకుల అంచనా. 'ఆప్'లో ఇంత మార్పు రావడానికి ఇటీవలి చండీగఢ్ మేయర్ ఎన్నిక పరిణామాల ప్రభావం కీలక పాత్ర పోషించిందని పరిశీలకుల అంచనా. ఈ పరిణామం ఆ రెండు పార్టీలపైనే కాకుండా ఇండియా కూటమిలోని అన్ని పక్షాలపై ప్రభావం చూపించూపించింది. 'కలసి ఉంటే కలదు సుఖం'అన్న సత్యాన్ని ఆ పార్టీలు గ్రహించినట్లు కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్, కూటమి భాగస్వాముల మధ్య పొత్తుకు ఎలాంటి ఇబ్బందులూ ఇప్పటివరకు లేవు. ఆర్‌జెడి, వామపక్షాలు లాంటి పార్టీలతో కాంగ్రెస్‌కు ఎలాంటి పేచీ ఇప్పటివరకు లేదు. ఇక మిగిలింది పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర మాత్రమే. ఈ రెండు రాష్ట్రాల్లో కూడా దీదీ పార్టీ టిఎంసి, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేనలతో కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు చేసుకోగలిగితే కూటమిలో పొత్తులు దాదాపుగా కుదిరినట్లే. మార్చి రెండో వారంలో లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించవచ్చన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో కూటమిలోని భాగస్వామ్య పక్షాలు సైతం సీట్ల సర్దుబాటు చర్చల ప్రక్రియను మరింత వేగవంతం చేసే అవకాశాలున్నాయి. నెల రోజుల క్రితం ఉంటుందా లేదా అనే స్థితిలో ఉన్న'ఇండియా' కూటమిలో ఇప్పుడు అన్ని పార్టీలు తిరిగి ఏకతాటిపైకి వస్తుండడం చూస్తే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కలిసికట్టుగా ఢీకొనాలన్న ప్రతిపక్షాల లక్ష్యం దాదాపుగా నెరవేరుతుందనిపిస్తుంది.

# మోదీ గ్యారంటీ రైతులకు లేదా....?




దేశ రాజధాని చుట్టూ యుద్ధ వాతావరణం నెలకొంది. ఎక్కడ చూస్తే అక్కడ బారికేడ్లు కనపడుతున్నాయి. వందలాది లారీల్లో ఇసుకను, మట్టిని తీసుకువచ్చి జేసీబీ ప్రొక్లెయినర్లతో రహదార్లపై పోస్తున్నారు. ఢిల్లీ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు రాజధానిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలీసులు బాష్పవాయువు, నీటి కానన్లను ప్రయోగించి వారిని చెదరగొడుతున్నారు. రాజధానికి ఇతర వాహనాల రాకపోకల్ని నిషేధించారు. పలు ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను విధించారు. అనేక చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాలు అంగుళం కదలాలంటే కష్టమయ్యే పరిస్థితి ఏర్పడింది. 2020-21లో ఢిల్లీ పొలిమేరల్లో కనపడ్డ దృశ్యాలే మళ్లీ పునరావృతమవుతున్నాయి. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు రైతులు తీవ్ర నిరసన తెలిపినప్పుడు వారి పోరాట పటిమను నీరు కార్చేందుకు ప్రభుత్వం తరఫున చాలా ప్రయత్నాలు చేశారు. రైతులను సంఘ వ్యతిరేక శక్తులు, ఉగ్రవాదులని కూడా నిందించారు. అభివర్ణించారు. తీవ్రమైన చలికి, వానకు, నిర్బంధానికి గురైన 700 మంది రైతులు ఆ నిరసన ప్రదర్శనల సందర్భంగా మరణించారు. 11 సార్లు రైతు ప్రతినిధులతో చర్చలు జరిపిన నాటి వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సాగు చట్టాలను వెనక్కి తీసుకునే ప్రసక్తి లేదని 2021 జూలై 28న ప్రకటన చేశారు. 2021 అక్టోబర్‌లో ఉత్తర ప్రదేశ్‌లోని లఖీంపూర్ ఖేరీలో నిరసన తెలుపుతున్న రైతులపై కేంద్రహోంశాఖ సహాయమంత్రి కుమారుడు వాహనం నడిపించడం, తర్వాత జరిగిన హింసాకాండలో 8 మందికి పైగా మరణించారు. చివరకు 2021 నవంబర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజల ముందుకు వచ్చి సాగు చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు కనీసమద్దతు ధరను మరింత సమర్థంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు కమిటీని వేస్తామని ప్రకటించారు. ఆ తర్వాత మాత్రమే రైతులు శాంతించారు. మళ్లీ ఇప్పుడు రైతులు ఎందుకు తీవ్ర నిరసన తెలిపేందుకు సమాయత్తమయ్యారు? మోదీ ప్రకటన చేసిన 9 నెలల తర్వాత 2022 జూలై 12న వ్యవసాయశాఖ మాజీ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ అధ్యక్షతన ఒక కమిటీ నేర్పాటు చేశారు. ఈ కమిటీలో సాగు చట్టాలను వ్యతిరేకించిన ఆర్థికవేత్తలు కానీ, నిపుణులు కానీలేరు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రానికి చెందిన రైతు ప్రతినిధులను ఎవర్నీ అందులో నియమించలేదు. విచిత్రమేమంటే ఈ కమిటీ ఇంతవరకూ మధ్యంతర నివేదిక కూడా సమర్పించలేదు. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు కూడా సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు మళ్లీ తమ డిమాండ్లను ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించాలనుకోవడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. మోదీ సర్కార్ మళ్లీ వారిని అణిచివేసేందుకు యథా ప్రకారం చర్యలు తీసుకోవడంలో కూడా ఆశ్చర్యం లేదు. నిజానికి 2014లో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చేందుకు ప్రధానంగా రైతులు కారణమయ్యారు. అనేక సభల్లో మోదీ కనీస మద్దతు ధర గురించి మాట్లాడారు. గోధుమ, వరి వంటి పంటలకు ఉత్పత్తి వ్యయం భరించడంతో 50శాతం లాభం కలిగించే విధంగా కొత్త ఫార్ములాను రూపొందిస్తామని ఆయన ప్రకటించారు. ఈ ఫార్ములా మోదీది కాదు. ఇటీవల మోదీ భారతరత్న ప్రకటించిన వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌ది. మోదీ అధికారంలోకి వచ్చాక ఈ ఫార్ములాను ఏనాడూ అమలుచేయలేదు. పైగా కనీసమద్దతు ధర అనే దానికే అర్థం లేకుండా చేసేందుకు, కార్పొరేట్లు వ్యవసాయ రంగంలో ప్రవేశించేందుకు వీలుగా సాగు చట్టాలను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించారు! ఈ చట్టాలను ఉపసంహరించుకున్న తర్వాత మోదీ ప్రభుత్వం ప్రకటించిన కనీసమద్దతు ధరలు స్వామినాథన్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా లేవు. భూసంస్కరణలు, రైతుల ఆత్మహత్యలు అరికట్టడం, వ్యవసాయ భూమి అమ్మకాన్ని క్రమబద్ధీకరించడం, నీటిపారుదల రంగంలో పెట్టుబడులు పెట్టడం, వ్యవసాయ భూమిని కార్పొరేట్లకు వ్యవసాయేతర అవసరాలకోసం అమ్మకుండా నిషేధించడం, గ్రామీణ బీమా అభివృద్ధి నిధిని ఏర్పాటు చేసి పంట బీమా, గ్రామీణ మౌలిక సదుపాయాలు కల్పించడం, రైతులకు 4 శాతం సరళ వడ్డీతో రుణాలు అందించడం వంటి అనేక సిఫారసులను కూడా స్వామినాథన్ కమిషన్ చేసింది. వీటిలో ఎన్ని మోదీ ప్రభుత్వం అమలు చేసింది? అమలు చేస్తే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, తమను అప్పుల వలయం నుంచి తప్పించాలని, రైతులకు, రైతు కూలీలకు పింఛను చెల్లించాలని, రైతులు ఇవాళ వీధుల్లోకి ఎందుకు వస్తారు? గత నిరసన ప్రదర్శనల సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోనే లేదు. ఆ ప్రదర్శనల్లో మరణించిన వందలాది రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించలేదు. ఇది కాకుండా మోదీ ప్రభుత్వం నీరుకార్చిన భూసేకరణ చట్టం, 2013ను పునరుద్ధరించాలని కూడా రైతులు కోరుతున్నారు. విద్యుత్ చట్టానికి చేసిన సవరణలు రైతులను వ్యవసాయం నుంచి దూరం చేసే లక్ష్యంతో రూపొందించారని విమర్శిస్తున్నారు. నాడు రైతులతో చర్చలు జరిపిన నరేంద్రసింగ్ తోమర్‌ను కేంద్ర కేబినెట్ పదవి నుంచి తప్పించి మధ్యప్రదేశ్ అసెంబ్లీకి పోటీ చేయించారు. కేంద్రంలో కనీసం 8 కేబినెట్ పదవులు నిర్వహించిన తోమర్ ఇప్పుడు అసెంబ్లీలో స్పీకర్‌గా బాధ్యత నిర్వహిస్తున్నారు. ఆయన స్థానంలో వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అర్జున్ ముండా కనీస మద్దతు ధరపై చట్టాన్ని హడావిడిగా చేయలేమని తాజాగా ప్రకటించారు. మరి గత అయిదు సంవత్సరాలుగా ఏమి చేస్తున్నారు? అసలు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పూర్తిగా అమలు చేయకుండా ఆయనకు భారతరత్న ప్రకటించడంలో అర్థం ఉన్నదా? ఇవాళ దేశంలో వ్యవసాయ రంగానికి న్యాయం చేయాలంటే పంటలకు కనీస మద్దతు ధరను హామీ ఇచ్చే చట్టాన్ని చేయాల్సిందేనని స్వామినాథన్ కమిషన్ సభ్యుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డా. ఆర్‌బి సింగ్ మంగళవారం ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఏ పంటకైనా ఉత్పత్తి వ్యయంలో కనీసం 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరను నిర్ణయించాలని తాము సిఫారసు చేశామని, కానీ దీన్ని దేశమంతటా ఒకే విధంగా అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. కనీస మద్దతు ధర విషయంలో మాత్రమే కాదు వ్యవసాయమౌలిక సదుపాయాలను కూడా మోదీ ప్రభుత్వం కల్పించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. రూ. లక్షకోట్లతో వ్యవసాయ మౌలికసదుపాయాల నిధిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మోదీ ప్రభుత్వం గత మూడేళ్లలో కేవలం రూ. 12వేల కోట్లే కేటాయించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇవాళ దేశంలో ఏ ప్రసార సాధనాలను చూసినా మోదీ గ్యారంటీ పేరుతో ప్రకటనలు ఊదరగొడుతున్నాయి. మోదీ చెప్పింది చేస్తారని ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు సర్వయత్నాలు చేస్తున్నారు. అయోధ్యలో బాల రాముడికి ప్రాణ ప్రతిష్ఠ చేసి మోదీ తన వాగ్దానం నిలుపుకున్నారేమో కాని ఈ దేశ రైతులకు మాత్రం తాను ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఇవాళ లక్షలాది రైతులు వీధిన పడడాన్ని బట్టి అర్థమవుతోంది. 2016-17లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న దష్ట్యా 2022 కల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనే విధాన ప్రకటన చేశారు. అయితే దేశంలో 70 శాతం మంది రైతుల ఆదాయం సంవత్సరానికి రూ.15 వేలు కూడా మించడం లేదని, కేవలం 10శాతం మాత్రమే రూ.30 వేల కంటే ఎక్కువ ఆర్జిస్తున్నారని భారత వ్యవసాయ పరిశోధనా మండల అధ్యయనం ఒకటి తెలిపింది. దేశంలో రైతాంగ సంక్షోభం నానాటికీ తీవ్రమవుతోంది కానీ తగ్గడం లేదని గత పదేళ్లలో పెద్ద ఎత్తున జరిగిన రైతుల ఆత్మహత్యలను బట్టి తెలుస్తోందని రైతు సంఘాలు అంటున్నాయి. మరి మోదీ గ్యారంటీ ఎవరికి? ఈ పది సంవత్సరాల్లో భారీ ఎత్తున సంపదను పోగు చేసుకున్న బడా పారిశ్రామికవేత్తలకేనా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. విచిత్రమేమంటే రైతుల నిరసన ప్రదర్శనల సందర్భంగా ఎన్డీఏ నుంచి వైదొలగిన అకాలీదళ్‌ను మళ్లీ ఎన్డీఏలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఒకప్పుడు రైతుల నిరసనల్లో కీలకపాత్ర పోషించి అనేక రైతు ప్రదర్శనల్లో పాల్గొన్న భారతీయ లోక్‌దళ్ నేత జయంత్ చౌదరిని కూడా ఎన్డీఏ వైపు దృష్టిసారించేలా చేశారు. కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించి నితీశ్ కుమార్‌ను ఎన్డీఏలోకి లాగినట్లే, జయంత్ చౌదరిని ఇండియా కూటమిలోంచి లాగి బీజేపీ వైపు తిప్పుకునేందుకు ఆయన తాత చౌదరి చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించారు.

# డబుల్ బెడ్‌రూం గతేంటి....?

**– గజ్వేల్ మండలం దాచారంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లు**

**– ఉమ్మడి జిల్లాలో సగానికిపైగా నిర్మాణం పూర్తి**



**సంగారెడ్డి :** గత ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహించిన ఉమ్మడి మెదక్ జిల్లాలోనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇంకా పూర్తిగా లబ్ధిదారులకు అందలేదు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్ల కిందట ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డబుల్ ఇళ్ల నిర్మాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరాల్లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించడంలో గత పాలకులు చొరవ చూపించలేకపోయారు. టెండర్లు ఖరారు చేసి, నిర్మాణాలు ప్రారంభించిన డబుల్ ఇళ్లలో ఇంకా వేల సంఖ్యలో అసంపూర్తిగానే ఉన్నాయి. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడంలోనూ అప్పటి పాలకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. మరికొన్ని ఇళ్ల నిర్మాణాలు జరిగినా వైరింగ్, నీటి కనెక్షన్ వంటి పనులు జరగక అలాగే ఉండిపోయాయి. ఇంకా మొదలుపెట్టని ఇళ్ల సంగతేంటో వారికే తెలియాలి. అధికార వర్గాల సమాచారం మేరకు ఇళ్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభంకాని చోట స్థల సమస్య ప్రధానంగా నెలకొన్నది. అలాగే, బిల్లుల చెల్లింపులోనూ జాప్యం జరుగుతుందన్న భావనతో ఆయా ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అనే పథకాన్ని తీసుకు వచ్చిన నేపథ్యంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిస్థితి ఏమిటీ అన్న ఆందోళన నెలకొన్నది. ఇప్పటికే పూర్తయిన సగంలో ఉన్న ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తుందా లేదా అన్నది తేలాల్సి ఉంది.

# సుడా మెగా లేఅవుట్.. అట్టర్‌ఫ్లాప్



**సిద్దిపేట అర్బన్ :** గత ప్రభుత్వ హయాంలో సిద్దిపేటలో ప్రతిష్టాత్మకంగా సిద్దిపేట అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సుడా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా లేఅవుట్ పరిస్థితి అయోమయంగా మారింది. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో సుడా లేఅవుట్‌పై రెండుసార్లు వేలం నిర్వహించినప్పటికీ ప్లాట్లను కొనడానికి ఎవరు అంతగా ఆసక్తి కనబరచలేదు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులో సుమారు 14 ఎకరాల అసైన్డ్ భూములను అధికారులు సేకరించి సుడా ఆధ్వర్యంలో మెగా వెంచర్‌కు ప్రణాళిక రూపొందించారు. ఈ లేఅవుట్‌లో సుమారు రూ.6 కోట్లతో మౌలిక వసతులను కల్పనకు పూనుకున్నారు. విశాలమైన రోడ్లు, పార్కు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టారు. అవి కూడా 50 శాతం వరకు పూర్తయ్యాయి. అక్కడున్న ధర కంటే అధిక ధర కారణమా.. లేకుంటే సిద్దిపేట పట్టణానికి కాస్త దూరంలో ఉంటుందనో.. తెలియదు కానీ వేలంలో పాల్గొనడానికి మాత్రం చాలా మంది సుముఖత చూపలేదు. 161 ప్లాట్లు చేయగా అందులో 60 ప్లాట్లను స్థలం ఇచ్చిన అసైన్డ్‌దారులకు కేటాయించారు. మిగిలిన ప్లాట్లను వేలం నిర్వహించగా 21 మాత్రమే అమ్ముడుపోయాయి. ఇందులో తొమ్మిది మాత్రమే పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ జరిగాయి. ఎనిమిది మంది పావులా వంతు మాత్రమే డబ్బు చెల్లించగా, నలుగురు రూ.5,000 మాత్రమే చెల్లించారు. అనుకున్నస్థాయిలో సుడా వెంచర్‌కు డిమాండ్ లేకపోగా ఈ తరుణంలోనే రాష్ట్రంలో ప్రభుత్వ మారడంతో లేఅవుట్‌పై నీలినీడలు కమ్ముకున్నాయి.

# ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆకు నమిలితే చాలు....!

హిందూ సంప్రదాయంలో తమలపాకులకి తమదయిన ప్రత్యేకము ఉంది. దేవుళ్లకు సమర్పించడానికి ముత్తయదువులకు తాంబూలం ఇవ్వడానికి తమలపాకులు వాడుతూ ఉంటాము. అంతేకాక చాలామంది భోజనం తర్వాత, తిన్నది బాగా జీర్ణం కావడానికి కూడా తమలపాకులతో తాంబూలం వేసుకుంటూ ఉంటారు. అంతేకాక తమలపాకులతో చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అవి ఏంటంటే.. చాలామందికి సీజనల్ చేంజెస్ వల్ల దగ్గు జలుబు,కఫం పేరుకుపోవడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ఒక తమలపాకు తీసుకొని అందులో ఒక లవంగం,రెండు తులసి ఆకులు ఒక యాలుక పెట్టి తాంబూలాగా తాంబూలంలాగా చుట్టుకుని,నమలడంతో ఆ రోగాలన్నీ తగ్గిపోతాయి. ఎందుకంటే ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఎవరైతే చుండ్రు జుట్టు రాలిపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటూ ఉంటారు. అలాంటి వారు ఒక తమలపాకు,గుప్పెడు మందార ఆకులు,ఒక స్పూన్ కలబంద గుజ్జు వేసి,బాగా మిక్సీ పట్టుకుని తలకు అప్లై చేసుకోవడంతో,ఎలాంటి జుట్టు సమస్యలైనా ఈజీగా తగ్గించుకోవచ్చు. తమలపాకులను వెల్లుల్లిపాయలు,చిన్న అల్లం ముక్క, తేనె కలిపి నమలడంతో సిరల్లో రక్తప్రసరణ వేగంగా జరుగుతుంది. చిన్న పిల్లల్లో కలిగే జలుబును ఒక తాయాన వదలదు. అలాంటి పిల్లలకు తమలపాకుపై చిటికెడు పసుపు వేసి,వేడి సెగకు ఉంచాలి. ఆ తర్వాత అది గోరువెచ్చగా ఉన్నప్పుడే నుదుటిపై పట్టులా వేయాలి. ఇంత ఒక్క రోజులోనే ఎటువంటి జలుబు అయినా ఈజీగా తగ్గుతుంది. భోజనం తర్వాత తమలపాకు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడి తిన్నది ఆరోగ్యంగా అరిగిపోతుంది. మరియు ఇది చెడు కొవ్వును కరిగించడంలో కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఎప్పుడైనా గాయాలైనప్పుడు తీవ్ర రక్తస్రావం జరుగుతున్నప్పుడు తమలపాకుని తీసుకొని దానిపై పసుపు,కొంచెం కర్పూరం వేసి గాయాలపై ఉంచినప్పుడు రక్తస్రావం తగ్గడమే కాకుండా గాయాలు కూడా తొందరగా మానిపోతాయి. తమలపాకులను రోజుకొకటి నమలడంతో చిగుళ్ల నుండి వచ్చే రక్తస్రావం,చిగుళ్ల వాపు,పళ్ళు పుచ్చి పోవడం వంటి సమస్యలకు నివారణ కలగడమే కాకుండా,నోటి దుర్వాసన,కడుపులో నుంచి వచ్చే అపాన వాయువు




తగ్గుతుంది. యూత్ లో మొటిమల వల్ల ముఖం నిండా అల్లుకుపోతూ ఉంటాయి. అలాంటి వారు తమలపాకును మెత్తగా నూరి మొటిమల మీద రాస్తే ముఖంపై ఉండే మొటిమలు,మచ్చలు ఈజీగా తగ్గుతాయి.

# ఎండు ద్రాక్ష ఆరోగ్యానికి ఎంత మేలంటే....?



డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎన్ని రకాలుగా మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందులో ముఖ్యంగా ఎండు ద్రాక్ష మన ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది. కాబట్టి ఖచ్చితంగా ఎండు ద్రాక్షని అందరూ తినాలి. ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల పొట్టను శుభ్రపరిచే ప్రక్రియ వేగవంతం అవుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు రోజూ ఎనిమిది నుంచి పది నానబెట్టిన ఎండుద్రాక్షలను తినాలి. ఇందులో పొటాషియం, పీచు పుష్కలంగా ఉండటం వల్ల బీపీని నియంత్రించడంలో ఎంతో మేలు చేస్తుంది. మీకు బలహీనమైన ఎముకలు లేదా కండరాల నొప్పులు ఉన్నట్లయితే, మీరు రోజూ నానబెట్టిన ఎండుద్రాక్షను తినాలి, ఎండుద్రాక్షలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది మీ ఎముకలను ఖచ్చితంగా బలోపేతం చేస్తుంది. రోజూ ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. నీళ్లలో నానబెట్టిన ఎండు ద్రాక్షను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తింటే.. శరీరం నుండి హానికరమైన కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది. విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటుంది.

# మిర్చితో ఆరోగ్యానికి ఎన్నో లాభాలు......?



మిరపకాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఎందుకంటే ఇమ్యూనిటీని పెంచే విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. వీటిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో, ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. క్యాప్సైసిన్ యాంటీమైక్రోబయల్ లక్షణాలు హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేస్తాయి. ఈ మధ్యకాలంలో గుండె సంబంధిత వ్యాధులతో చాలామంది సమసి పోతున్నారు. ఆహారంలో తగిన కారం లేదా పచ్చి మిరప కాయల్ని యాడ్ చేసుకుంటే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. బీపీని తగ్గించడానికి, రక్తప్రసరణను మెరుగు పరచడానికి క్యాప్సైసిన్ సహాయపడుతుంది. కారంతో కూడిన ఆహారం తీసుకున్నవారు హార్ట్ స్ట్రోక్, హార్ట్ ఎటాక్ ల బారిన తక్కువగా పడుతున్నారని కొన్ని పరిశోధనలు తెలిపాయి. అంతే కాదు మిరపకాయలు కొలెస్ట్రాల్ లెవల్స్ కంట్రోల్ చేసి హార్ట్ హెల్త్ కు సపోర్ట్ చేస్తాయి. మిరపలో ఉండే క్యాప్సైసిన్ నొప్పి నివారణ లక్షణాలు కలిగి మంచి పేయిన్ కిల్లర్ గా పని చేస్తోంది. వాపును కూడా తగ్గించే గుణం మిర్చిలో ఉంటే పోషకాలకు ఉంటుంది. కండరాల నొప్పి, అర్థరైటీస్ వంటి వ్యాధులు ఉన్నవారు కాస్త కారంగానే తినాలి. మిర్చి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి ఇవి శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కొని దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలను తగ్గిస్తాయి. విటమిన్ సి, కెరోటినాయిడ్స్ వంటి ఈ యాంటీఆక్సిడెంట్లు బాడీలో హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# ఉదయం టీకి బదులుగా కలబంద జ్యూస్



కలబంద ఆరోగ్యాల గని అంటారు. దీని వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఉదయాన్నే పరగడుపున కలబంద రసం తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదంట. కానీ చాలా మంది ఉదయం లేవగానే టీ లేదా కాఫీ తాగుతుంటారు. కానీ వాటికి బదులుగా కలబంద రసం తాగడం శ్రేయస్కరం. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందువలన ఇది ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపిస్తుంది. రోజూ ఉదయం పరగడుపున అలోవెరా జ్యూస్ తాగడం వలన అది కొలెస్ట్రాలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే దీని వలన చర్మం నిగ నిగ మెరవడమే కాకుండా,చురుకుదనం, జీర్ణశక్తిని పెంచడం, రక్తంలో చక్కెరను నియంత్రించడం వంటివి చేస్తుంది. అదే విధంగా కలబందలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ పాలీఫెనాల్స్ శరీరంలో ఫ్రీ రాడికల్స్‌ను తగ్గిస్తుంది. అంతే కాకుండ సమ్మర్‌లో చాలా మంది డీ హైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. అలాంటి వారు రోజూ ఉదయం అలోవెర జ్యూస్ తాగడం లేదా, జెల్ పీసెస్‌లో కాస్త చక్కెర వేసుకొని తినడం వలన శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. శరీరంలోని వేడిని తగ్గించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది.

# రోజూ నిమ్మరసం తాగితే.....

ప్రతి రోజు నిమ్మరసం తాగడం వల్ల శరీరం డిటాక్స్ అవుతుందని అందరూ అంటున్నారు. కానీ మన శరీరం దాని స్వంత అంతర్నిర్మిత నిర్విషీకరణ విధానాలను కలిగి ఉందని గుర్తుంచుకోవడం ముఖ్యం. ఇది ప్రధానంగా కాలేయం, మూత్రపిండాల ద్వారా సంభవిస్తుంది. అయినప్పటికీ, నిమ్మకాయ నీటిని తాగడం అనేది వల్ల మూత్ర ఉత్పత్తిని ప్రేరేపించి ఈ అవయవాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది శరీరం నుండి విషాన్ని, వ్యర్థ పదార్థాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఉదయాన్నే నిమ్మరసం తాగడం వల్ల కడుపులో యాసిడ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది రోజంతా ఆహారం జీర్ణం కావడానికి సహాయపడుతుంది. నిమ్మరసం ఆమ్లత్వం కడుపులో కనిపించే సహజ ఆమ్లాలను అనుకరించటానికి సహాయపడుతుంది.


జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. నిమ్మకాయలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇచ్చే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా కణాలను రక్షించడంలో సహాయపడుతుంది. నిమ్మకాయ నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరానికి అవసరమైన విటమిన్ సి లభిస్తుంది. ఇది మీ రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. మన శరీరానికి కావల్సిన హైడ్రేషన్‌ని పెంచడానికి ఉదయాన్నే నిమ్మరసం



తాగడం ఒక గొప్ప మార్గం. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం, జీర్ణక్రియకు సహాయం చేయడం, పోషకాలను రవాణా చేయడం వంటి శారీరక విధులకు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా అవసరం.


నీరు మాత్రమే ఆర్ద్రీకరణకు సహాయపడుతుంది. నీటిలో నిమ్మకాయను కలపటం వల్ల రుచిని మెరుగుపరుస్తుంది. ఎక్కువ నీరు తాగడానికి మీకు సహాయపడుతుంది. ఇది మీరు హైడ్రేటెడ్‌గా ఉండటానికి సహాయపడుతుంది. ఇది బరువును తగ్గిస్తుంది. ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. కాబట్టి ఖచ్చితంగా నిమ్మరసం తాగండి. ఆరోగ్యంగా ఉండండి. అయితే నిమ్మరసం మితంగా మాత్రమే తాగండి.

# సంజీవని వంటి గింజలు...




మన చుట్టూ మనకు తెలియకుండానే ఎన్నో రకాల గింజలు సైతం మన ఆరోగ్యానికి మేలు చేస్తూ ఉంటాయి.. ముఖ్యంగా ఈ గింజలను అవిసెగింజలను కూడా పిలుస్తూ ఉంటారు. ఈ గింజలు ఏకంగా సంజీవని కంటే ఎక్కువ మేలు చేస్తాయని కూడా మన పూర్వీకులు నమ్ముతూ ఉంటారు. ముఖ్యంగా మహిళలు నెలసరి క్రమం తప్పకుండా ఈ అవిసెగింజలను ఆహారంలో చేర్చుకుంటే సరిపోతుంది. మహిళలకు ఎంతో ఉపయోగకరమైన గింజలుగా ఇవి ఉంటాయి. ముఖ్యంగా ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. రొమ్ము క్యాన్సర్ ని సైతం నిర్మూలించే పోషకాలు కూడా కలవు. ఒమేగా త్రీ వంటి ఆమ్లాలు కూడా కలిగి ఉంటాయి.

# వీరు మాత్రం అస్సలు తినకూడదు?



వంకాయ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీని గురించి అసలు తెలియని వారుండరు..ఎందుకంటే, మన భారతీయ వంటకాలలో వంకాయ కూరకు అభిమానులు ఎక్కువగా ఉంటారు. అందుకే చాలా మంది కూడా తమ రోజువారీ ఆహారంలో వంకాయతో ఎన్నో రకాల వంటకాలను తయారు చేసుకొని తింటూ ఉంటారు. వంకాయ లాంటి రుచికరమైన కూర ఇంకోటి లేదని మన పెద్దలు అంటారు. ఎందుకంటే ఈ వంకాయ రుచిలో రారాజు వంటిదని చెప్పాలి. పైగా ఈ వంకాయలో చాలా రకాల పోషకాలు ఉన్నాయి. అయితే, వంకాయ కూర తినడం ఖచ్చితంగా కొంతమందికి హానికరం చాలా హానికరమట. కొన్ని వ్యాధులతో బాధపడుతున్నవారు వంకాయ కూరని తినడం వల్ల లక్షణాలు మరింత ఎక్కువ అవుతాయి. ఇంకా అదే విధంగా వంకాయ ఖచ్చితంగా కొందరికి అనారోగ్య సమస్యలను కలిగిస్తుంది. వంకాయను ఎలాంటి వారు తినకూడదో ఇప్పుడు మనం పూర్తిగా తెలుసుకుందాం. పైల్స్ లేదా హెమరాయిడ్స్ సమస్యతో బాధపడేవారు వంకాయను అస్సలు తినకూడదు. నిజానికి వంకాయ తింటే పైల్స్ సమస్య ఖచ్చితంగా చాలా తీవ్రమవుతుంది. ఇంకా అలాగే కిడ్నీ స్టోన్ సమస్య ఉన్నవారికి వంకాయ తినడం హానికరం. ఎందుకంటే వంకాయ గింజలు మూత్రపిండాల్లో రాళ్ళ ఏర్పడటానికి కారణమవుతాయి. అందుకే కిడ్నీ సంబంధిత వ్యాధులు కలిగిన వారు వంకాయ నియోగానికి ఖచ్చితంగా చాలా దూరంగా ఉండాలి. రుమటాయిడ్ రోగులు లేదా మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు కూడా వంకాయ తినకూడదు. వంకాయ తినడం వల్ల శరీరంలో వాత దోషం పెరుగుతుంది. ఇది కీళ్లపై ఒత్తిడిని పెంచుతుంది. మీ కీళ్లలో నొప్పిని మరింత తీవ్రం చేస్తుంది.

# చెరకు రసంతో శరీరక మార్పులు...



ఎండాకాలం వచ్చిందంటే చాలు చాలా మంది చెరకు రసాన్ని తాగడానికే ఎక్కువగా ఇష్టపడతారు. ఎండ వేడిని తట్టుకునేందుకు కనీసం రోజుకో గ్లాసు చెరకు రసం అయినా తాగకుండా ఉండలేరు. అయితే ఈ రసంలో ఉండే మెగ్నీషియం, కాల్షియం ఇతర పోషకాలు ఉండి చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. మెటిమలు మంట అలాంటి వాటిలో ఇబ్బంది పడేవారు చెరకు రసం తాగితే మంచిది. ఎందుకంటే ఇందులో ఉండే గ్లైకోలిక్ యాసిడ్, ఆల్ఫా-హైడ్రాక్సీ ఆమ్లాలను కలిగి ఉండి ఉపశమనంను కలిగిస్తాయి. ఈ రసంను ముఖంతో పాటు మెడపై అప్లై చేసి 20 తర్వాత కడిగితే ముఖం మెరిసేలా తయారవుతుంది. అలాగే చెరకు రసాన్ని కొబ్బరి నీళ్లతో కలిపి తీసుకుంటే పలు ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండటం తో పాటుగా.. మూత్రపిండాల్లో రాళ్ల తగ్గించడంలో సహాయ పడతాయి. అలాగే రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. జీర్ణ సమస్యలతో బాధపడేవారు చెరకు రసం తప్పక తాగాలి. ఇది కడుపులో %జూప్త్ర% స్థాయిలను నిర్వహించడానికి, జీర్ణ ద్రవాలను రిలీజ్ చేయడానికి సహాయపడతాయి. ఇందులో ఉండే లవణాలు నోటి దుర్వాసనను దూరం చేయడంతో పాటు దంతాలు పుచ్చిపోకుండా చేస్తుంది. అలాగే గొంతు నొప్పిని తగ్గిస్తుంది. ఐరన్, మెగ్నీషియం, కాల్షియం, ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండి ఎండాకాలం శరీరం డీహైడ్రేషన్ గురి కాకుండా చేస్తుంది. జలుబు ఇతర సమస్యలను తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేస్తుంది. చెరకు రసం శరీరంలో ప్రోటీన్స్ లెవల్స్‌ను పెంచుతుంది.



## వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న అనుపమ


# సహజంగా కనిపించడం ఇష్టం



కెరీర్ ఆరంభంలో తాను కొన్ని విచిత్రమైన అనుభవాలను ఎదుర్కొన్నానని, దర్శకులు తన పాత్ర విషయంలో ఏం చెబుతున్నారో అర్థమయ్యేది కాదని చెప్పింది అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కెరీర్ తొలినాటి అనుభవాలను పంచుకుందీ భామ. ఆమె మాట్లాడుతూ 'కెరీర్ తొలినాళ్లలో ఓ సినిమా ఆడిషన్‌కు వెళ్లాను. దర్శకుడు సినిమాలోని పాత్ర గురించి ఏం చెబుతున్నారో అర్థం కాలేదు. ఓ లుక్ టెస్ట్‌కు వెళ్లినప్పుడు కూడా ఫొటోగ్రాఫర్ నాకు ఆ పాత్ర సూట్ కాదన్నట్లుగా మాట్లాడాడు. ఆ తర్వాత ఆయనే వచ్చి క్షమాపణ చెప్పాడు. ఇలాంటి అనుభవాలు ఎన్నో ఉన్నాయి' అని తెలిపింది. అయితే సినిమాల విషయంలో తనకు కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలున్నాయని, తన పాత్ర విషయంలో దర్శకుడితో పాటు తన టీం కూడా సహాయం చేస్తుందని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్. 'కొందరు నన్ను బరువు తగ్గితే బాగుంటుందని చెబుతుంటారు. కానీ ఆ అవసరం లేదు. తెరపై సహజంగా కనిపించడానికే నేను ప్రాధాన్యతనిస్తాను. దర్శకులు సూచనల మేరకు నటిస్తే ఏ పాత్రలోనైనా రాణించవొచ్చని నేను నమ్ముతాను' అని మృణాల్ ఠాకూర్ పేర్కొంది. ప్రస్తుతం ఈ భామ విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.

# పుత్రోత్సాహంలో నిఖిల్






యువ హీరో నిఖిల్ తండ్రయ్యారు. ఆయన సతీమణి డాక్టర్ పల్లవి బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ శుభవార్తను నిఖిల్ సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటోలను షేర్ చేశారు. 'మా ప్రేమకు గుర్తుగా ఈ చిన్నారిని మా జీవితాల్లోకి ఆహ్వానిస్తున్నాం. సెలబ్రేషన్స్ చేసుకోవాల్సిన తరుణమిది' అంటూ నిఖిల్ సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. నిఖిల్, పల్లవిల వివాహం 2020లో జరిగింది. 'కార్తికేయ-2' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపును తెచ్చుకున్నారు నిఖిల్. ప్రస్తుతం ఆయన 'స్వయంభూ' చిత్రంలో నటిస్తున్నారు. దీనితో పాటు 'ది ఇండియా హౌస్' 'కార్తికేయ-3' చిత్రాలకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

## దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులు


# ఉత్తమ నటుడు షారుఖ్‌ఖాన్





దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డుల ప్రదానోత్సవం మంగళవారం రాత్రి ముంబయిలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు బాలీవుడ్ తారలు, దర్శకనిర్మాతలు హాజరయ్యారు. 'జవాన్' చిత్రానికిగాను బాలీవుడ్ అగ్ర హీరో షారుఖ్‌ఖాన్ ఉత్తమ నటుడిగా, చిత్ర కథానాయిక నయనతార ఉత్తమ నటిగా అవార్డులను స్వీకరించారు. గత డిసెంబర్‌లో విడుదలై దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన 'యానిమల్' చిత్రానికిగాను సందీప్ రెడ్డి వంగా ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన షారుఖ్‌ఖాన్.. జనరంజకమైన చిత్రాల ద్వారా ప్రేక్షకులను అలరించడమే తన అభిమతమని పేర్కొన్నారు. 'మంచి సినిమాలు చేస్తానని మీకు మాటిస్తున్నా. యాక్షన్, రొమాంటిక్, కామెడీ ఏ జోనర్ చిత్రమైనా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేందుకు ప్రయత్నిస్తా' అని షారుఖ్‌ఖాన్ పేర్కొన్నారు.

# పవర్‌ఫుల్ పోలీస్ 'భీమా'



గోపీచంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భీమా'. ఏ.హర్ష దర్శకుడు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న విడుదలకానుంది. బుధవారం ఈ సినిమా టైటిల్ సాంగ్ 'గల్లీ సౌండుల్లో' విడుదలైంది. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ స్వరపరచిన ఈ పాటను సంతోష్ వెంకీ ఆలపించారు. గోపీచంద్ పాత్ర స్వభావాన్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది.

నేరస్థులను భయపెట్టే ఓ స్ట్రిక్ట్ పోలీసాఫీసర్ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తూ మాస్ బీట్‌లో ఈ పాట ఆకట్టుకుంది. ఈ చిత్రంలో గోపీచంద్ పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపిస్తారని..మాస్, ఫ్యామిలీ, యాక్షన్ అంశాల కలబోతగా సినిమాను తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: స్వామి జె గౌడ, సంగీతం: రవి బస్రూర్, సంభాషణలు: అజ్జు మహంకాళి, దర్శకత్వం: ఏ.హర్ష.

# జనవరిలో 47 లక్షల కొత్త ఫోలియోలు.....

న్యూఢిల్లీ: మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమలో జనవరిలో 46.7 లక్షల కొత్త ఫోలియోలు నమోదయ్యాయి. డిజిటల్ మార్గాల ద్వారా ఫండ్స్‌లో సులభంగా ఇన్వెస్ట్ చేసే వెసులుబాటుకుతోడు, ఆర్థిక సాధనాల పట్ల పెరుగుతున్న అవగాహన ఈ వృద్ధికి తోడ్పడుతున్నట్టు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గడిచిన ఏడాది కాలాన్ని పరిశీలించినా, నెలవారీగా ఫోలియోల పెరుగుదల 22.3 లక్షలుగా ఉన్నట్టు మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) తాజా డేటా వెల్లడిస్తోంది. ఈ ఏడాది జనవరి చివరికి మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ వ్యాప్తంగా ఉన్న మొత్తం ఫోలియోలు 16.96 కోట్లకు పెరిగాయి. క్రితం ఏడాది జనవరి చివరికి ఉన్న 14.28 కోట్ల ఫోలియోలతో పోలిస్తే 19 శాతం పెరుగుదల కనిపిస్తోంది. ఇక 2023 డిసెంబర్ చివరి నుంచి ఈ ఏడాది జనవరి చివరికి ఫోలియోలలో 3 శాతం వృద్ధి నమోదైంది. ఒక మ్యూచువల్ ఫండ్ పథకంలో ఒక ఇన్వెస్టర్ పెట్టుబడికి సంబంధించి ఇచ్చే గుర్తింపును ఫోలియో (పెట్టుబడి ఖాతా)గా చెబుతారు. ఒక ఇన్వెస్టర్‌కు ఒకటికి మించిన పథకాల్లో పెట్టుబడులు కలిగి ఉంటే, అప్పుడు ఒకటికి మించిన ఫోలియోలు ఉంటాయి.

"డిజిటల్ పరిజ్ఞానం పెరగడం, ఖర్చు చేసే ఆదాయంలో వృద్ధి, ఆర్థిక అక్షరాస్యత అనేవి సంప్రదాయ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టాఫీస్ సేవింగ్ స్కీమ్‌లు కాకుండా ఇతర సాధనాల వైపు చూసేలా చేస్తున్నాయి. ఇదే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఇతోధికం కావడానికి దోహం చేస్తున్నాయి"అని వైట్‌ఓక్ మ్యూచువల్ ఫండ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ప్రతీక్ పంత్ తెలిపారు. మెజారిటీ ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకు డిజిటల్ ఛానళ్లనే ఎంపిక చేసుకుంటున్నట్టు చెప్పారు. ఈ ఏడాది జనవరిలో నమోదైన 46.7 లక్షల ఫోలియోలలో ఈక్విటీలకు సంబంధించి 34.7 లక్షలుగా ఉన్నాయి. దీంతో జనవరి చివరికి ఈక్విటీ పథకాలకు సంబంధించిన ఫోలియోలు 11.68 కోట్లకు చేరాయి.




## దేశ వృద్ధికి.. కార్పొరేట్ పెట్టుబడుల ఊతం




**ముంబయి :** కార్పొరేట్ రంగం తాజాగా పెడుతున్న పెట్టుబడులతో దేశ వృద్ధి తదుపరి దశకు ఊతం లభించనుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజా బులిటెన్‌లో పేర్కొంది. అదే సమయంలో ద్రవ్యోల్బణం స్థిరంగా 4% వద్ద కొనసాగితే, జీడీపీ వృద్ధికి గట్టి పునాదిలా ఉపకరిస్తుందని పేర్కొంది 'స్టేట్ ఆఫ్ ద ఎకానమీ' పేరిట ఆర్‌బీఐ ప్రచురించిన ఫిబ్రవరి బులిటెన్ ప్రకారం.. 2023-24 ప్రథమార్ధంలో సాధించిన వృద్ధి ధోరణిని మన ఆర్థిక వ్యవస్థ కొనసాగించనుంది. తాజా మూలధన వ్యయాలు వృద్ధికి ఊతమివ్వనున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కూడా 2024లో అంచనా కంటే మిన్నగా వృద్ధిని నమోదు చేస్తుందన్న అంచనాలున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా పెట్టుబడులపై ప్రైవేటు కార్పొరేట్ రంగం సానుకూలంగా ఉంది. 2023 ఏప్రిల్-డిసెంబరులో ప్రధాన బ్యాంకులు/అన్ని ఆర్థిక సంస్థలు కలిసి వివిధ ప్రాజెక్టులకు ఇచ్చిన రుణాలు రూ.2.4 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2022 ఇదే సమయంతో పోలిస్తే ఇవి 23% అధికం. ప్రభుత్వ రుణాలపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్) చేసిన వాదనను ఆర్‌బీఐ వ్యాసం తిరస్కరించింది. దేశ రుణం-జీడీపీ నిష్పత్తి అంచనాల కంటే తక్కువగానే నమోదు కావొచ్చని 'ద షేప్ ఆఫ్ గ్రోత్ కంపాటబుల్ ఫిస్కల్ కన్సాలిడేషన్' పేరుతో ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ దేబబ్రత పాత్రా ఆధ్వర్యంలో రాసిన వ్యాసం పేర్కొంది. మౌలిక వసతులు, పర్యావరణ మార్పు, డిజిటలీకరణ, కార్మిక శక్తి నైపుణ్యాల పెంపు వంటి వాటిపై చేస్తున్న వ్యయాలు దీర్ఘకాలంలో మంచి ప్రతిఫలాలను ఇవ్వగలవని వివరించింది. ఐఎమ్ఎఫ్ అంచనా వేసిన రుణం-జీడీపీ నిష్పత్తి కంటే తక్కువే నమోదు కావొచ్చనీ తెలిపింది.

## పేటీఎం చరిత్ర ఇది.. అందుకే ఇన్ని సమస్యలు!




రిజర్వ్ బ్యాంక్ దర్యాప్తులో మరికొన్ని విషయాలు వెలుగుచూశాయి. ఒకే పాన్ నెంబర్ ను వంద కంటే ఎక్కువ ఖాతాలకు.. మరికొన్ని కేసుల్లో ఒకే పాన్ నెంబర్ ను వేలాది కస్టమర్ ఖాతాలకు లింక్ అయి ఉంది. ఆ ఖాతాలలోని లావాదేవీల విలువ కోట్ల రూపాయల కంటే ఎక్కువగా ఉంది. ఇది కనీస కేవైసీకి నిబంధనలను కూడా పాటించలేదు. మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆరేళ్ల కిందటే అంటే 2017లో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుండి బ్యాంకింగ్ లైసెన్స్‌ని పొందింది. తరువాత బ్యాంక్ తన కార్యకలాపాలు ప్రారంభించిన ఒక సంవత్సరంలోనే లైసెన్సింగ్ షరతులను ఉల్లంఘించినందుకు.. కేవైసీ నిబంధనలను పాటించనందుకు రెగ్యులేటరీ క్లాంప్‌డౌన్‌ను ఎదుర్కొంది. 2018లో కొత్త ఖాతాల ఓపెనింగ్ ఆగిపోయింది. 2021లో రెండో క్రాక్ డౌన్ వచ్చింది. పేటీఎం పేమెంట్ బ్యాంక్ తప్పుడు సమాచారాన్ని సమర్పించిందని ఆర్బీఐ కోటి రూపాయిల జరిమానా విధించింది. తరువాత ఆరు నెలలకే.. పేటీఎం, %ాఅవ%97 కమ్యూనికేషన్‌ల సర్వర్‌లు రెండు వేర్వేరు సర్వర్ లుగా పనిచేయకపోవడంతో పేటీఎం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్బీఐ పర్యవేక్షణ పరిమితిని విధించింది.

# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై.....



## చర్చలకు లండన్‌కు భారత ప్రతినిధి బృందం

**న్యూఢిల్లీ :** స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై చర్చల కోసం భారత అధికార ప్రతినిధి బృందం లండన్ బయలుదేరనుంది. ఇరు దేశాలకు చెందిన ప్రతినిధులు వస్తువులు, సేవలు, నిబంధనలు వంటి పలు అంశాలపై చర్చలు జరుపుతారు. ఈ చర్చల పురోగతిని ప్రధాన మంత్రి కార్యాలయం గత వారం సమీక్షించడంతో ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ విషయాలన్నింటినీ పరిష్కరించాలన్నదే ఈ పర్యటన ఉద్దేశ్యమని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2022 జనవరిలో భారత్, బ్రిటన్‌లు ఈ చర్చలను ప్రారంభించాయి. ఇప్పటివరకు 13 దఫాలుగా చర్చలు జరిగాయి. గత నెల్లో 14వ దఫా చర్చలు మొదలయ్యాయి. ప్రతిపాదిత ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం(బిఐటి)పై చర్చలు కూడా సాగుతున్నాయి. ఈ ఒప్పందంలో 26 చాప్టర్లు వున్నాయి. వాటిల్లో వస్తువులు, సేవలు, పెట్టుబడులు, మేథో సంపత్తి హక్కులు వంటివి వున్నాయి.


# రూ.27 లక్షల 7 సీటర్ ఎస్‌యూవీ..

## కేవలం రూ.14 లక్షలకే.. ఓసారి చూసేయ్యండి!




ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా బడ్జెట్‌ను సెట్ చేయాల్సి ఉంటుందని గుర్తించుకోండి. మనం ఏ ధరలో కారను కావాలని కోరుకుంటున్నామో? అదే ధరలో కారును కొనాలి? కొంచెం ఎక్కువ పెట్టుకుంటే మంచి కారు వస్తుందనే ఉద్దేశంతో చాలా మంది బడ్జెట్‌ను అంచనావ వేయకుండా కారును కొనుగోలు చేస్తారు. కరోనా ఆటోమొబైల్ మార్కెట్‌ను సంక్షోభంలోకి నెట్టేసింది. ముఖ్యంగా ఉద్యోగ నష్టాలు, జీతాల్లో కోత, కంపెనీల మూత ఇలా ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో ఆటో మొబైల్ రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతుంది. చాలా మంది కార్ల కొనుగోలుదారులు ఈఎంఐలను చెల్లించకలేక కార్లను అమ్ముకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం పరిస్థితులు మెరుగయ్యాయి. అయితే ప్రజలు కూడా సేవింగ్స్ మొత్తం ఖర్చు అయ్యిపోవడంతో సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుకే మక్కువ చూపుతున్నారు. ముఖ్యంగా కార్లల్లో కచ్చితం సెకండ్ హ్యాండ్ కార్లను ఎంచుకుంటున్నారు. ఈ రోజుల్లో వాహనాలకు డిమాండ్ భారీగా ఉంది. కార్లకు క్రేజ్ మరింత పెరిగింది. కరోనా తర్వాత ప్రతి ఒక్కరు కారు కొనుగోలు చేయాలని ఆశపడుతున్నాడు. ఒకప్పుడు డబ్బున్నవాళ్లే కార్లు కొనుగోలు చేసేవారు. కానీ ఇప్పుడు సామాన్యుడు సైతం కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. అయితే కొత్త కారు కొనుగోలు చేసేందుకు స్థోమత లేని వారు సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. ఈ రోజుల్లో రెండు లక్షలలోపు కూడా సెకండ్ హ్యాండ్ కార్లు లభిస్తున్నాయి. ప్రస్తుతం సెకండ్ హ్యాండ్ కార్ల ప్లాట్‌ఫామ్ భారీగానే వెలుస్తున్నాయి. తక్కువ ధరల్లో మంచి కార్లు లభిస్తుండటంతో సామాన్యులు సైతం వీటిపై చూస్తున్నారు. అయితే కారు కొనుగోలు చేయాలని భావించే సామాన్యులకు ఓ బంపర్ ఆఫర్ అందుబాటులో ఉంది. కార్స్ 24 వెబ్‌సైట్‌లో తక్కువ ధరల్లోనే అద్భుతమైన కార్లు అందుబాటలో ఉన్నాయి. మీరు కూడా కారు కొనాలని భావిస్తే ఒకసారి ఈ సైట్‌ను సందర్శిస్తే తక్కువ ధరల్లోనే కారు సొంతం చేసుకోవచ్చు. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా బడ్జెట్‌ను సెట్ చేయాల్సి ఉంటుందని గుర్తించుకోండి.

## ఉల్లి ఎగుమతులపై మార్చి 31 వరకు నిషేధం



దేశంలో ఉల్లి నిల్వలు, ఉత్పత్తి తక్కువగా ఉన్నందున గతంలో ప్రకటించినట్లుగానే మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం అమల్లో ఉంటుందని కేంద్ర ప్రకటించింది. 2023, డిసెంబర్ 8న కేంద్రం ఉల్లి ఎగుమతులపై మార్చి 31 వరకు నిషేధం విధించింది. ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేయలేదని ఇది కొనసాగుతుందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ స్పష్టం చేశారు. ఉల్లి దేశీయంగా తగినంతగా అందుబాటులో ఉంచడంతో పాటు, ధరల నియంత్రణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 19న కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేయనుందని వార్తలు వచ్చాయి. దీంతో దేశంలోనే అతి పెద్ద ఉల్లి మార్కెట్ మహారాష్ట్రలోని లాసల్‌గావ్‌లో ధరలు పెరిగాయి. క్వింటాల్ ఉల్లి ధర 1,280 రూపాయల నుంచి 1,800 రూపాయలకు పెరిగింది. హెూల్‌సేల్‌లో కిలో 40.62 రూపాయలకు చేరింది. రబీ సీజన్‌లో మహారాష్ట్రలో ఉల్లి పంట దిగుబడి బాగా తగ్గుతుందని అంచనా. దీంతో రానున్న కాలంలో వీటి ధరలు మరింత పెరుగుతాయని భావిస్తున్నారు. 2023 రబీ సీజన్‌లో ఉల్లి దిగుబడులు 22.7 మిలియన్ టన్నులుగా ఉంటుందని అంచనా వేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ వంటి ఉల్లి ప్రధానంగా పండించే రాష్ట్రాల్లో ఈ రబీ సీజన్‌లో దిగుబడులు తగ్గుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. దీని వల్ల మార్చి 31 తరువాత కూడా ఉల్లి ఎగుమతులపై నిషేధం కొనసాగించే అవకాశం ఉంది. ఇంటర్ మినిస్టీరియల్ గ్రూప్ అనుమతితో స్నేహపూర్వక దేశాలకు పరిమితంగా ఎగుమతులు చేస్తున్నారు.

# లగ్జరీ బ్రాండ్లలో మలబార్ గోల్డ్.....




**ముంబై :** ప్రపంచంలోని టాప్-100 లగ్జరీ బ్రాండ్లలో భారత్‌కు చెందిన ప్రముఖ ఆభరణాల తయారీ, వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌కు 19వ స్థానం దక్కింది. దేశీయ లగ్జరీ గూడ్స్ మేకర్లలో అగ్రస్థానంలో ఉన్నది. గత ఏడాదికిగాను సోమవారం విడుదలైన డెలాయిట్ గ్లోబల్ లగ్జరీ గూడ్స్ తయారీదారుల జాబితాలో దేశంలోని 6 కంపెనీలకు చోటు లభించింది. వీటిలో మలబార్ గోల్డ్‌తోపాటు టైటాన్, కల్యాణ్ జ్యుయెల్లర్స్, జోయాలుక్కాస్, సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్, తంగమయిల్ జ్యుయెల్లరీ ఉన్నాయి. ఇందులో 5 నగల వ్యాపార సంస్థలే కావడం విశేషం. ఫ్యాషన్ యాక్సరీ తయారీదారుగా టైటాన్ ఉన్నది. కాగా, టాటా గ్రూప్‌నకు చెందిన టైటాన్‌కు 24వ ర్యాంకు వచ్చింది. కల్యాణ్ జ్యుయెల్లర్స్‌కు 46వ స్థానం, జోయాలుక్కాస్‌కు 47వ స్థానం దక్కాయి. అలాగే 78వ స్థానంలో సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్ ఉండగా, 98వ ర్యాంకులో తంగమయిల్ జ్యుయెల్లరీ నిలిచింది. ఈ జాబితాలో మలబార్ గోల్డ్‌కు స్థానం దక్కడం ఇదే తొలిసారి. 2023లో ఈ కంపెనీ టర్నోవర్ 4 బిలియన్ డాలర్లకుపైగా ఉన్నది. డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి మారకం విలువ ప్రకారం ఇది దాదాపు రూ.34,000 కోట్లు. ఇక టైటాన్ టర్నోవర్ 3.67 బిలియన్ డాలర్లు. సుమారు రూ.30,000 కోట్లు. కాగా, భారత్‌లో లగ్జరీ గూడ్స్ మార్కెట్ క్రమేణా విస్తరిస్తూపోతున్నట్టు తాజా డెలాయిట్ రిపోర్టు తెలియజేసింది. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ కంపెనీలు ముందుందు మరింత ప్రభావం చూపగలవని అభిప్రాయపడింది. వీటిలో మలబార్ గోల్డ్‌తోపాటు టైటాన్, కల్యాణ్ జ్యుయెల్లర్స్, జోయాలుక్కాస్, సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్, తంగమయిల్ జ్యుయెల్లరీ ఉన్నాయి.

# ఇంద్రాణీ ముఖర్జీ డాక్యుమెంటరీ విడుదలకు తాత్కాలిక బ్రేక్




ముంబై : దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన షీనా బోరా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంద్రాణీ ముఖర్జీపై రూపొందిన ఓ డాక్యుమెంటరీ విడుదలకు బాంబే హైకోర్టు తాత్కాలికంగా బ్రేక్ వేసింది. ఫిబ్రవరి 29 వరకు దీనిని విడుల చేయొద్దని నెట్‌ఫ్లిక్స్‌ను ఆదేశించింది అంతలోపు ఈ డాక్యుమెంటరీ ని సిబిఐ, కోర్టు కోసం ప్రత్యేకంగా ప్రదర్శించాలని సూచించింది. ' ది ఇంద్రాణీ ముఖర్జీ స్టోరీ : ది బర్రీడ్ ట్రూత్ పేరుతో ఓ డాక్యుమెంటరీ రూపొందింది. ఫిబ్రవరి 23న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలకు సిద్ధమైంది. అయితే, దర్యాప్తు పూర్తయ్యేవరకు ఓటీటీలో విడుదల కాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ బాంబే హైకోర్టును సీబీఐ ఆశ్రయించింది. విచారించిన డివిజన్ బెంచ్, దర్యాప్తు సంస్థతోపాటు న్యాయస్థానం వీక్షించేందుకు ముందస్తుగా ప్రదర్శించాలని సదరు ఓటీటీ సంస్థను ఆదేశించింది. దీనికి నెట్‌ఫ్లిక్స్ అంగీకరించింది. తదుపరి విచారణ (ఫిబ్రవరి 29) వరకు విడుదల చేయబోమని న్యాయస్థానానికి తెలిపింది.

2012లో తన కుమార్తె షీనాబోరా హత్య కేసులో ఇంద్రాణీ ముఖర్జీ ప్రధాన నిందితురాలిగా ఉన్నారు. ఈ కేసులో అరెస్టై సుమారు ఆరున్నరేళ్లు జైల్లో ఉన్న ఇంద్రాణీ, 2022 మేలో బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ వ్యవహారంపై ఇటీవల ఓ డాక్యుమెంటరీ సిరీస్ రూపొందింది. అయితే దర్యాప్తు కొనసాగుతున్నందున, అది పూర్తయ్యేవరకు ఈ సిరీస్ విడుదల చేయొద్దని సీబీఐ వాదిస్తోంది. సీబీఐ ప్రకారం ఈ కేసులో మొత్తం 237 మంది సాక్షులకు గాను ఇప్పటివరకు 89 మందిని విచారించినట్టు సమాచారం.

# కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తామనడం కిషన్ రెడ్డి అవివేకం

హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తామని మాట్లాడటం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రగల్భాలు పలకడం ఆయన అవివేకానికి నిదర్శనమని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. 2014 ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, 2018 ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఇక్కడ ఒకే ఒక్క సీటు గెలిచిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలికిన బిజెపి నాయకులు బొక్కా బోర్లా పడ్డారని, మళ్లీ రానున్న ఎంపి ఎన్నికల్లో 17 స్థానాల్లో గెలుస్తామని మాట్లాడటం కిషన్ రెడ్డి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం కాదా? అని సుధాకర్ గౌడ్ ప్రశ్నించారు.




కాంగ్రెస్ - బిఆర్ఎస్ ఒక్కటే అని మాట్లాడుతున్న కిషన్ రెడ్డి లిక్కర్ రాణి ఎమ్మెల్సీ కవితను వదిలిపెట్టబోమని ఢిల్లీలో మీడియా సమావేశం పెట్టి హెచ్చరించిన బిజెపి నాయకులంతా ఎందుకు మౌనంగా ఉన్నారో అందరికీ తెలుసన్నారు. రాజకీయ లబ్ధి కోసం బేరసారాలతో లిక్కర్ కేసును తాత్కారం చేస్తున్న విషయం జగమెరిగిన సత్యమేనన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రహస్య మిత్రులని జగమంతా తెలుసునని, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకిచ్చిన అన్ని వాగ్దానాల అమలు చేసి తీరుతామని సుధాకర్ గౌడ్ అన్నారు. హామీల గారడీతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపిని రానున్న ఎన్నికల్లో శంకరగిరి మాన్యాలకు పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పంటలకు మద్దతు ధర కోరుతూ ఢిల్లీలో మలిదశ ఉద్యమం చేస్తున్నరైతుల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఖర్కశంగా వ్యవహరిస్తోందని బండి సుధాకర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మతతత్వ రైతు వ్యతిరేక బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పడానికి దేశ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు.

# 200కు పైగా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలు




న్యూఢిల్లీ: భారత నౌకాదళానికి రూ. 19,000 కోట్ల వ్యయంతో 200కు పైగా బ్రహ్మోస్ సూపర్‌సానిక్ క్రూయిజ్ క్షిపణులను, దానికి సంబంధించిన పరికరాలను కొనుగోలు చేయడానికి కేంద్ర భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఎస్) ఆమోదం తెలిపినట్లు వ్యవహారం గురించి తెలిసిన అధికార వర్గాలు గురువారం తెలిపాయి. నౌకాదళం పోరాట పాటవాన్ని పెంపొందించేందుకు ఈ క్షిపణులను వివిధ యుద్ధ నౌకలపై మోహరిస్తారని ఆ వర్గాలు తెలిపాయి. సిసిఎస్ ఆమోదం తెలిపిన దాని ప్రకారం దాదాపు 290 కిలోమీటర్ల నుంచి తాజాగా రూపొందించిన 450 కిలోమీటర్ల రేంజి కలిగిన అధునాతన బ్రహ్మోస్ క్షిపణులున్నాట్లు తెలుస్తోంది. భారత్ రష్యా జాయింట్‌వెంచర్ అయిన బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ జలాంతర్గాములు, నౌకలు, విమానాలు, భూమి లేదా లాంచ్ ప్లాట్‌ఫామ్‌లనుంచి ప్రయోగించగల బ్రహ్మోస్ క్షిపణులను తయారు చేస్తుంది. బ్రహ్మోస్ క్షిపణులు శబ్దానికి దాదాపు మూడు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణిస్తాయి. ఈ క్షిపణుల కొనుగోలుకు సంబంధించిన అధికారిక ఒప్పందంపై రాబోయే కొద్ది నెలల్లో కుదుర్చుకోవడం జరుగుతుందని ఆ వర్గాలు తెలిపాయి. మన దేశం బ్రహ్మోస్ క్షిపణులను ఎగుమతి కూడా చేయనుంది. 2022 జనవరిలో ఫిలిప్పీన్స్‌కు ఈ క్షిపణుల ఎగుమతికి సంబంధించి 375 మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ క్షిపణుల సరఫరా వచ్చేనెలనుంచి ప్రారంభమవుతుంది. అర్జెంటీనాతో పాటుగా మరికొన్ని దేశాలు కూడా మన దేశంనుంచి బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి.

## మేడారానికి పూనకం.. వనం వీడి జనం మధ్యకు సమ్మక్క

మేడారం మహా జాతర అత్యంత కోలాహలంగా సాగుతోంది. సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో కీంకారణ్యం పులకించిపోతోంది. అశేష జనవాహినికి అభయమిచ్చేందుకు ఆదివాసీల ఇలవేల్పు సమ్మక్క చిలకలగుట్ట నుంచి గద్దెలపైకి చేరుకుంది. సమ్మక్క తల్లి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. మేడారం మహా జాతరలో అత్యంత కీలకఘట్టం సమ్మక్క ఆగమనమే. సమ్మక్క ఆగమనం కోసం ఉదయమే ఏర్పాట్లు మొదలయ్యాయి. పూజారులు అడవి నుంచి వెదురు వనం, అడెరాలు తెచ్చి గద్దెపై ఉంచారు. సాయంత్రం ప్రధాన పూజారి నేతృత్వంలో పూజాలరుల బృందం చిలుకలగుట్ట అడవికి వెళ్లింది. అక్కడి నుంచి గుట్టుపైకి ప్రధాన పూజారి ఒక్కరే వెళ్లారు. అక్కడ పూజా తంతు అంతా ఆనవాయితీ ప్రకారం గోప్యంగా సాగింది. ఆ తర్వాత తల్లిని తీసుకొని కిందికి దిగారు. సమ్మక్క గద్దెలపైకి రాగానే జిల్లా ఎస్పీ గౌరవసూచకంగా గాల్లో కాల్పులు జరపడం ఆనవాయితీగా వస్తోంది. సమ్మక్క రాకను సూచించే ఈ శబ్దంతో ఒక్కసారిగా చిలకలగుట్ట ప్రాంతం భక్తిభావంతో ఉప్పొంగిపోయింది. ప్రభుత్వం తరపున మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఆమె రాక కోసం తనువెల్లా కళ్లు చేసుకొని ఎదురు చూసిన యావత్ భక్తకోటి... ఆమె గుట్ట దిగగానే జేజేలు పలికారు. సమ్మక్కను చిలకల గుట్ట నుంచి దాదాపు 2 కిలోమీటర్ల పొడవునా డోలు వాద్యాలు, గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. డప్పు చప్పుళ్లు, డోలు వాద్యాలు మారుమోగుతుంటే అడవిని వీడి సమ్మక్క జనం మధ్యకు వచ్చి గద్దెలపైకి చేరింది. తొలిరోజు వనదేవతల గద్దెలపైకి రావడం ఆద్యంతం సందడిగా సాగింది. కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారిని ఆదివాసీ పూజారులు డోలు వాయిద్యాలతో తోడ్కొని వచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులనూ గద్దెలపై కొలువుదీర్చారు. ఇక గద్దెలపైన కొలువైన వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. జంపన్నవాగు జనసంద్రమైంది. కీకారణ్యం కోలాహలంగా మారింది. ఇది జనమా - వనమా అనట్లు మేడారం అభయారణ్యం మొత్తం జనారణ్యంగా మారిపోయింది.



### రైతు మృతిని హత్య కేసుగా....

# నమోదుకు డిమాండ్




చండీగఢ్ : పంజాబ్ హర్యానా సరిహద్దులో ఆందోళన సాగిస్తున్న రైతు మృతి చెందడంపై సంయుక్త కిసాన్ మోర్చా గురువారం తీవ్ర సంతాపం వెలిబుచ్చింది. ఈ మృతిని హత్య కేసుగా నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ఈ సంఘటనను ఖండిస్తూ బ్లాక్‌డేగా ప్రకటించింది. దీనికి నిరసనగా ట్రాక్టర్ మార్చ్ చేపట్టడానికి నిర్ణయించింది. బుధవారం నాడు రైతుల ఆందోళనలో పాల్గొన్న 21 ఏళ్ల శుభకరణ్ సింగ్ హర్యానా పోలీస్‌లకు, పంజాబ్ రైతులకు మధ్య తలెత్తిన ఘర్షణలో ప్రాణాలు కోల్పోయాడు. పంజాబ్ సంగూర్ జిల్లాలో ఖనౌరీ సరిహద్దు పాయింట్ దగ్గర ఆ రైతు ఢిల్లీ మార్చ్ ఆగిపోయింది. గురువారం నాడు ఇక్కడ నిర్వహించిన రైతుల సమావేశం తరువాత సంయుక్త కిసాన్ మోర్చా కొన్ని నిర్ణయాలు ప్రకటించింది. ఈనెల 26 న దేశం మొత్తం మీద జాతీయ రహదార్లపై ట్రాక్టర్ ర్యాలీలను రైతులు చేపడతారని, మార్చి 14న ఢిల్లీ లో మహాపంచాయత్ నిర్వహిస్తారని వెల్లడించింది.పోలీస్‌ల దమనకాండకు నిరసనగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా , హర్యానా హోంమంత్రి అనిల్ విజ్ దిష్టిబొమ్మలను శుక్రవారం దగ్ధం చేయడమౌతుందని ప్రకటించింది. ఖనౌరీ సరిహద్దులో రైతు మృతి చెందడాన్ని హత్య కేసుగా నమోదు చేయాలని, ఆ రైతు కుటుంబానికి రూ. కోటి నష్టపరిహారంగా అందజేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నేత బల్బీర్ సింగ్ రాజేవాల్ విలేఖరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఢిల్లీ ఛలో పిలుపుపై వేలాది మంది రైతులు తరలి వచ్చి శంభు, ఖనౌరీ సరిహద్దుల్లో తిష్టవేయడాన్ని గురువారం సమావేశంలో సమీక్షించారు. పంజాబ్, హర్యానా, తదితర రాష్ట్రాల ఎస్‌కెఎం నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వేటాడిన పులి దంతాన్ని మెడలో ధరించా : శివసేన ఎంఎల్ఏ



ముంబై : 37 ఏళ్ల క్రితం 1987లో తాను పులిని వేటాడి దాని దంతాన్ని మెడలో ధరించుకున్నానని ఏక్‌నాథ్ షిండే సారథ్య శివసేన ఎంఎల్ఏ వివాదాస్పద ప్రకటన చేశారు. మహారాష్ట్ర లోని విదర్భ రీజియన్ బుల్ధానా నియోజక వర్గానికి చెందిన సంజయ్ గైక్వాడ్ చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడియోలో గైక్వాడ్‌ను ఆ పులి అవశేషాలు ఎక్కడని ప్రశ్నించగా, తన మెడలో ధరించిన పులిదంతాన్ని చూపించారు. 1987లో పులిని వేటాడానని, దాని దంతాన్ని తొలగించి మెడలో ధరించుకున్నానని చెప్పారు. ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవం సందర్భంగా సోమవారం ఆయన ఈ ప్రకటన చేశారు. అది రికార్డు అయింది. షిండేకు ప్రత్యర్థి ఉద్ధవ్ థాక్రేకు చెందిన పత్రిక సంస్థ సామ్నా దీన్ని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. 1987 కు ముందే పులుల్ని వేటాడడం నేరంగా చట్టం అమలు లోకి వచ్చింది. దీనిపై గైక్వాడ్‌కు కాల్ చేయగా స్పందించలేదు.

### గొర్రెల పంపిణీ అక్రమాల కేసులో

# నలుగురు ప్రభుత్వ అధికారుల అరెస్ట్



హైదరాబాద్ : బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీలో అక్రమాల కేసులో అరెస్టులు మొదలయ్యాయి. ఈ స్కాంపై విచారణ జరుపుతున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం నలుగురు సీనియర్ ప్రభుత్వ అధికారులను అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో కామారెడ్డి వెటర్నరీ ఏరియా ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ ధర్మపురి రవి, మేడ్చల్ పశుసంర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయి, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతి రెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేష్‌లను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. గొర్రెల పంపిణీలో భారీగా అవకతవకలు జరిగాయనే ఆరోపణ నేపథ్యంలో ఎసిబి అధికారులు కొద్దిరోజులుగా దర్యాప్తు చేస్తున్నారు. రికార్డుల పరిశీలన, బాధితుల నుంచి వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. బినామీల పేర్లతో నిధులను దారి మళ్లించారనే ఆధారాలను సేకరించారు. ఈ కేసులో పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్ల పాత్రలపైనా ఎసిబి అధికారులు ఆరా తీస్తున్నారు. ఇటీవల కాగ్ కూడా ఈ పథకంలో భారీగా అవకతవకలు జరిగాయని తన నివేదికలో పేర్కొంది.

**మాజీ మంత్రికి ఉచ్చు బిగియనుందా..!?**

గొర్రెల స్కీమ్ లో జరిగిన స్కామ్ పై గచ్చిబౌలి పోలీసు స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు కాగా ఈ కేసులు ఎసిబికి బదిలీ చేశారు. ప్రైవేట్ వ్యక్తులతో కలిసి ఉన్నతాధికారులు బినామీ ఖాతాలు తెరిచి రూ. 2.10 కోట్ల నిధులు మళ్లించారని ఎసిబి గుర్తించింది. ఈ క్రమంలో ఓ వైపు అధికారుల అరెస్టుల పర్వం తీవ్ర కలకలం రేపుతున్నది. అయితే కేసు పూర్వపరాలు ఎలా ఉన్నా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కనుసన్నల్లోనే ఈ అక్రమాలు జరిగాయనే ఆరోణలు గుప్పుమంటున్నాయి. దీంతో ప్రస్తుతం నలుగురు అధికారులు అరెస్ట్ కాగా, ఈ కేసులో అంతిమంగా మాజీ మంత్రికి ఉచ్చుబిగిసుకోనున్నాదా? అనేది గులాబీ పార్టీతో పాటు ఆయన అభిమానుల్లో చర్చగా మారుతున్నది. పశుసంవర్ధక శాఖలో ఇప్పటికే ఫైల్స్ మాయం కేసు నడుస్తుండగా తాజాగా గొర్రెల పంపిణీ స్కీమ్ లో అక్రమాల కేసుపై ఎసిబి దూకుడుతో ఏం జరగబోతున్నదనేది సస్పెన్స్ గా మారింది. తీవ్రస్థాయిలో ఆసక్తిని రేపుతోంది.

## సింహాలకు ఆ పేర్లు మార్చండి:కలకత్తా హైకోర్టు



కోల్‌కత: బెంగాల్ సఫారీ పార్కులోని ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచిన అక్బర్ అనే మగ సింహానికి, సీత అనే ఆడ సింహానికి పేర్లు మార్చాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కలకత్తా హైకోర్టు గురువారం ఆదేశించింది. మీ ఇంట్లో పెంచుకుంటున్న పెంపుడు జంతువుకు హిందూ దేవతల పేరో లేదా ముస్లిం మతగురువు పేరో మీరు పెడతారా అని ప్రభుత్వ న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. సీత, అక్బర్ అనే పేర్లు గల రెండు సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచాలన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విశ్వ హిందూ పరిషత్(విహెచ్‌పి) దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ కొనసాగించిన సింగిల్ జడ్జి బెంచ్ జస్టిస్ సౌగత భట్టాచార్య దేశంలో అత్యధిక శాతం మంది ప్రజలు సీతాదేవిని ఆరాధిస్తారని తెలిపారు.

అక్బర్‌ను లౌకిక ముఘల్ సామ్రాజ్యాధినేతగా అభివర్ణించారు. మనలో ఎవరు ప్రభుత్వంలో ఉన్నా ఆ సింహాలకు అక్బర్, సీత అని పేర్లు పెట్టి ఉండేవారం కామని న్యాయమూర్తి అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ అని ఏ జంతువుకైనా పేరు పెట్టాలని ఎవరైనా ఆలోచిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో అత్యధిక శాతం మంది ప్రజలు సీతను కొలుస్తారని ఆయన చెప్పారు. అలాగే సమర్థుడు, విజేత, లౌకికవాదిగా ముఘల్ చక్రవర్తి అక్బర్‌కు మంచి పేరు ఉందని ఆయన అన్నారు. తాను కూటా ఈ రెండు సింహాలకు ఆ పేర్లను పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నానని న్యాయమూర్తి అన్నారు. ఆ రెండు సింహాలకు త్రిపు జూపార్కు అధికారులు 2016, 2018లో పేర్లు పెట్టారని, ఇటీవలనే బెంగాల్ సఫారీ పార్కుకు వాటిని తరలించారని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. బెంగాల్‌కు చేరుకున్న తర్వాత ఈసింహాల పేర్లు వివాదంగా మారాయని అదనపు అడ్వకేట్ జనరల్ దేబ్‌జ్యోతి చౌదరి తెలిపారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com